హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

304496

ఉదయం
హైదరాబాదు
మంగళ వారం
13-5-1975
THE ANDHRA PATRIKA
Regd. H/ HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 62
సంచిక : 41
పుటలు : 4
వెల : 25 పైసలు

సూర్యహాస్ ట్రియంఫ్ వాడండి
సూర్యహాస్ సెంటు కంపెనీ, పిఠాపురం

పగటి వలె వెలుగు పొందుటకు!
బెంగాల్ లాంపులవారి ఫ్లూరసెంట్ ట్యూబులు
మే. వి. పరశురామ్ & కంపెనీ

ఎగుమతుల అభివృద్ధి పరిశీలనకు ప్రత్యేక కేబినెట్ కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 12: దిగుమతి ధర పెరిగి దిగుమతి సరుకుల భారం పడింది. ఇక ఎగుమతులు 10—12 శాతం పెంచవలసి వచ్చినదని, అందుచేత ఎగుమతుల అభివృద్ధి విషయాల పరిశీలనకు ప్రత్యేకంగా కేబినెట్ కమిటీ ఏర్పాటు చేశామని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ప్రకటించారు.

అఖిలభారత ఆల్పాల్పదారుల సంస్థ 35వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ పాడుపు మొత్తాలను లాభదాయకమైన రంగాలలో పెట్టుబడి చేయాలన్న శ్రీ వీ. వి. సి. అధ్యక్షుడు శ్రీ శాంతిలాల్ సోనయ్య సూచనను ఆమె పూర్తిగా సమర్థించారు. అయితే డివిడెండ్లపై నిర్బంధాలను తొలగించాలన్న అయన కోర్కెను ప్రధాని తిరస్కరించారు. అలా చేయడమేమిటి దోపిడీదారి కాజాలన్నారు.

డివిడెండ్లపై నిర్బంధం ఫలితంగా పారిశ్రామికరంగ నైపుణ్యతకి ఎక్కువగా పెట్టుబడి పెట్టాలి అన్నారు. ఈ మొత్తాలను ఉత్పాదక కార్యక్రమాలకు వినియోగించుకోవడమైనదని శ్రీమతి గాంధి అన్నారు.

దేశంలో అభ్యుదయ్యే పాడుపు మొత్తాలను సాధ్యమైనంత ఎక్కువగా నూకరించడం, వాటిని తెలివిగా, ఎంపిక చేయుబడిన ప్రాధమ్యత రంగాలలోను సక్రికలలోను పెట్టుబడి చేయడం ద్వారా వర్తమాన దేశాలు అభివృద్ధిని సాధించవచ్చని, దారిద్ర్య సమస్యను ఎదుర్కొని సమర్థించవచ్చునన్న అభిప్రాయంతో ఆమె ఏకీభవించలేదు.

ప్రధాని తమ ప్రసంగంలో యువతీ యువతులు అన్నారు : „పాడుపు మొత్తాలలో ఎక్కువ భాగం సంపార పన్నుగా పాడుపు చేసుకున్నవే. ఈ మొత్తాలను వ్యవసాయము, పశుపోషణ, కోళ్ళ పరిశ్రమను, చిన్నపరిశ్రమల వంటి వాటిలో పెట్టుబడి చేయడం అవసరం. కేవలం ప్రభుత్వ, కార్పొరేట్ రంగాలకు తోడ్పడే విధంగా పెట్టుబడి చేయాలి. ప్రస్తుతం యీ మొత్తాలలో చాలా భాగం అడంబరమైన ఇళ్ల నిర్మాణాలకు, బంగారు నగలు మొదలైన వస్తువులకు వినియోగిస్తున్నారు. ఈ దోరణి పూర్తిగా మారాలి.

„కార్పొరేట్ రంగానికి సంబంధించిన పాడుపు మొత్తాలను పెంచడం అవసరం. హక్కుల కన్నా విధులకు బాధ్యతలకు ప్రాధాన్యత నిచ్చి అంతా ఉద్దేశసంకల్పంతో గట్టిగా కృషి చేయాలి.

సమస్యల ఎగవేతను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి. ఇంతవరకు సమస్యలను తప్పించుకున్న రంగాలపై పన్నుల పడటు నూడాలి. సబ్సిడీలను తగించి, సరియైన ధర నిర్ణయ విధానాలను అనుసరించాలి.

ఈ పర్యాల వలన రాష్ట్రాలలో రాజకీయమైన యుద్ధాలు వస్తాయి. ప్రతిపన్నులు అవసరమైనవి యీ ఆర్థిక చర్యలకు వ్యతిరేకంగా కంగా ఆందోళనలను ప్రారంభించాయి. దేశశ్రేయస్సు, దృష్ట్యా, యీ చర్యల విషయంలో అందరి మధ్య ఏకాభిప్రాయం, లభనగాపన వుండాలి.

ఆర్థిక వ్యవస్థ పునాదిని మెరుగుపర చేందుకు, ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు, ఎగుమతి స్తోమతను పెంపొందించుకునేందుకు, అధికసంఖ్యాక ప్రజానీకానికి అవసరమైన సరుకుల ఉత్పత్తికి, సేవల కల్పనకు తోడ్పడే విధంగా పాడుపు మొత్తాలను ప్రాధమ్యత రంగాలలో పెట్టుబడి పెట్టాలి.

సభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య కన్నా ప్రాధాన్యత, ప్రాధాన్యేతర రంగాల మధ్య భేదం చూపాలన్న శ్రీ సోనాయియా అభిప్రాయంతో నేను ఏకీభవిస్తాను. ఇది జరిగి నప్పుడు, అనుకున్న ప్రకారం పెట్టుబడిని క్రమబద్ధం చేయడం కూడా అవసరం

(మిగతా 3 వ పేజీలో)

ఉభయులం విచారణకు నిలుద్దాం: కామరాజ్‌కు కరుణానిధి సవాల్

మద్రాసు, మే 12: తమిళనాడు, తమిళ మంత్రివర్గ సహచరులమీద గల ఆరోపణలపై విచారణకు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి సంసిద్ధత వెల్లడించారు. అయితే కాంగ్రెస్ అధికారంలో ఉన్న 20 నిర్ణయాలలో జరిగిన పలు అక్రమాలపై విచారణకు నిలుచో నంసిద్ధంగా సాతకాంగ్రెస్‌నాయకుడు శ్రీ కె. కామరాజును ఆయన సవాలు చేశారు.

శ్రీ కామరాజు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న తొమ్మిదేండ్లలో సహా కాంగ్రెస్‌పాలన పూర్తిగా అవినీతికరమైనదని తాము గట్టిగా చెప్పగలమని ఆయన అన్నారు.

1967 లో డి. ఎం. కె. అధికారానికి వచ్చినప్పటినుండి దాని అవినీతికి వ్యతిరేకంగా తాము పోరాటం సాగిస్తూనే ఉన్నామని ఇటీవల శ్రీ కామరాజు చేసిన ప్రకటనపై శ్రీ కరుణానిధి పత్రికలవారితో మాట్లాడుతూ ఈ సవాలు విసిరారు.

మొత్తం కాంగ్రెస్ పాలనలోను, శ్రీ కామరాజు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అవకతవకలు గురించి విచారణ ఏర్పాటు చేస్తే ఆయన వాటికి సరిజాయిషీ చెప్పగలరా అని శ్రీ కరుణానిధి ప్రశ్నించారు. పెద్ద భూస్వాములకు, వాణిజ్యవేత్తలకి, పెట్టుబడి దారులు, వార్తాపత్రికలయాజమాన్యాలకు చూపిన ఆదరాభిమానాలు, తన పార్టీ కార్యకర్తలు అనుసరించిన పథనాలు, శ్రీవిల్లిపుత్తూరు నియోజకవర్గం ఎన్నికలు ఎగ్రహం దొంగిలింపబడటం వంటి సలువిషయాలు ఎలాజరిగాయో వారే వివరించాలి అని ఆయన అన్నారు.

డి. ఎం. కె. కు సంబంధించినంతవరకు ఏలాంటి విచారణ నిర్భాటైనా తగినదూరం అందించడమే గాక, ఆవిచారణకు నిలబడి నివారించగలమని వివరించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ డి. ఎం. కె. ను నిమర్శించి ఖండించలేదన్నది శ్రీ కామరాజుకు బాధకలిగించినట్లు తోస్తోంది అని శ్రీ కరుణానిధి అన్నారు. శ్రీ కామరాజు నిమర్శకు ఇచ్చిన సమాధానం శ్రీ ఎం.జి. రామచంద్రన్‌కు కూడా వర్తించగలదని ఆయన తెలియ జేశారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ సంక్షోభం పరిసమాప్తమైనట్లే

న్యూఢిల్లీ, మే 12 : ఉత్తర ప్రదేశ్‌లో నిర్మాణ రాజకీయ సంక్షోభం సమసిపోయినట్లే కనిపిస్తున్నది.

ప్రధాని శ్రీమతి గాంధీతో 70 నిమిషాలు మంతనాలు జరిపిన పిమట ముఖ్యమంత్రి బహుగుణ పత్రికల వారితో మాట్లాడుతూ శాసన సభాపక్షం నాయకత్వాన్ని మార్చే విషయం ప్రధాని తమతో ప్రస్తావించనే లేదని అన్నారు.

ప్రధాని సలహా ప్రకారం ప్రస్తుతం 'ఆమె సలహా ఎప్పుడూ ఒకటే. నేనువారు ఇక్కడ కాబట్టి నాయకులిద్దరూ వ్యవహరించాలని రాష్ట్ర పరిస్థితిని గురించి సమావేశపరిచాను పార్టీలో విభేదాలన్నవి కుటుంబ విషయాలు. వాటిని ప్రధాని దాకా తెచ్చే బదులు మాలో మేమే అక్కడే చర్చించి పరిష్కరించుకొని పుంటే బాగుండేది' అని శ్రీ బహుగుణ అన్నారు.

పార్టీ సభ్యులలో గల విభేదాలు పరిష్కరించటానికి అన్ని ప్రయత్నాలూ చేస్తామనీ, మంత్రులతో సహా అందరినీ కలుపుకుంటూ కలిసి పనిచేస్తామని అయన అన్నారు.

నాయకత్వంలో మార్పు రావాలని ఆశిస్తున్న వారులు డిమాండ్ చేస్తున్నట్లు విషయాన్ని ప్రధాని నోకు చెప్పారా అని విలేకరులు అడగగా 'బాంబే విషయం అనే సమస్యలో ఎప్పుడూ లేదు' అని అయనన్నారు.

శ్రీ బహుగుణ ప్రధానిని కలిసి వెంటనే కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బరువా సలహాను కలిశారు. శ్రీ బరువా అంతకుముందు ప్రధానిని కలిశారు.

న్యూయార్క్ మార్కెట్

న్యూయార్క్, మే 12 —

నోవెంబరు	46.68
కోటింగ్	46.60

రాజ్యసభలో

కిష్టగౌడ్, భూమయ్యలను క్షమించాలని సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 12: నక్సలైట్ కైదీలు శ్రీయుతులు కిష్టగౌడ్, భూమయ్యలను క్షమించి విడిచి పెట్టాలని కాంగ్రెసుతో పాటు అన్ని రాజకీయపార్టీలు రాజ్యసభలో అర్థించాయి

శ్రీయుతులు కిష్టగౌడ్, భూమయ్య కేవలం రాజకీయమైన వదవి, వారి మరణ శిక్ష రాజకీయంగా మంచ బడిందని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్త అన్నారు. 36 సంవత్సరాల క్రితం మరణ శిక్ష రద్దు చేసి క్షమాభిక్ష పెట్టాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. శ్రీ భూపేష్ గుప్త ప్రతిరోజూ రాజ్యసభలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తూనే వున్నారు.

మానవతాదృష్ట్యా కనీసం వారి మరణ శిక్ష తీసివేసి అయినా రద్దు చెయ్యాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ కోరారు.

ఇదే ఆదర్శాలను నమ్ముకొని కిష్టగౌడ్, భూమయ్యలు అపవ్య మార్గాల్లో నడచారనీ, రాజకీయ పరమైన ప్రముఖుల్ని విచ్చి వారికి మరణశిక్ష విధించారని వారిని క్షమించాలని శ్రీ చంద్ర శేఖర్ అన్నారు.

భారతీయ లోక్‌దళ్ పార్టీ తరపున శ్రీ బి. రాజ్ ఈ ఇద్దరినీ క్షమించి విడిచి పెట్టాలని కోరారు

ఎం. పి. ల అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 12: నక్సలైట్ నాయకులు కిష్టగౌడ్, భూమయ్యలకు క్షమాభిక్ష ప్రసాదించవలసిందని వివిధ రాజకీయ పక్షాలకు చెందిన 75 మంది పార్లమెంటు సభ్యులు, కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టుపార్టీ అధికార ప్రతినిధులు నేడు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు

ఉరిశిక్ష అనుభవించబోతున్న నక్సలైట్ నాయకులు కిష్టగౌడ్, భూమయ్యలకు క్షమాభిక్ష ప్రసాదించవలసిందిగా రాష్ట్రపతి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహమద్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, కేంద్ర అంతరంగిక శాఖమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిలకు విజ్ఞప్తి చేస్తూ సోమవారం కమ్యూనిస్టు నాయకులు శ్రీ రామనారాయణ రెడ్డి, శాసన సభ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రామచంద్రులు తదితరులు 11 మంది న్యూఢిల్లీలోని ఢాకా నివాసంలో విలేకరులతో మాట్లాడారు.

అదేరోజున పిఠాపురం స్టేషన్‌లో విజయవాడ—వాల్తేరు ప్యాసింజర్ రైలును వారు అడ్డుకున్నారు. దాదాపు 14600 రూపాయల ఆదాయం కలిగిన 64.82 కిలోమీటర్ల దూరం ప్రయాణించిన ఈ రైలును వారు నిలిపివేశారు.

నల్గొండ—మిర్యాలగూడ పిల్లకాలువను అదేరోజున నేరేడుచర్ల స్టేషన్‌లో అడ్డుకున్నారు. కేంద్ర ప్రభుత్వ, కార్పొరేట్ రంగాలకు లోబడే విధంగా పెట్టుబడి చేయాలి. ఇప్పుడే ఈ విధంగా పెట్టుబడి చేయాలి. ఇప్పుడే ఈ విధంగా పెట్టుబడి చేయాలి.

ఉస్మానియా అధ్యాపకులకు జగన్‌మోహన్‌రెడ్డి హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12: ఉపాధ్యాయులు, విద్యార్థులను తమ స్వప్రయోజనాలకు వినియోగించుకోరాదని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ పి. జగన్ మోహన్ రెడ్డి నిన్న హెచ్చరించారు.

ఉపాధ్యాయులకు మూడు నెలల వేతనం లుప్తి, వారిని ఉద్యోగం నుండి తొలగించడానికి విశ్వ విద్యాలయ నిబంధన వుందని శ్రీ జగన్ మోహన్‌రెడ్డి గుర్తు చేశారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయం ఉపాధ్యాయ సంఘం వారు జి. ఎం. పి. హాలులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ సమావేశంలో శ్రీ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ, విశ్వ విద్యాలయం నడపడానికి అధ్యాపకులు ముఖ్యమని, వారికి తమ పూర్తి సహకారం అందిస్తగలమని అన్నారు. విశ్వ విద్యాలయ వ్యవహారాలు చక్కదిద్దడమే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. విశ్వ విద్యాలయానికి చెందిన సంస్థలలో సమగ్ర చర్యలు జరిపిన పిదపే, సంస్థను చక్కబరచడానికి, పరిపాలనా సంబంధమైన చర్యలు తామలేసుకొంటున్నట్టు ఆయన తెలియ చేశారు. న్యాయం కలుగజేయడమే తమ లక్ష్యమని ఉపాధ్యాయుల ప్రయోజనాలను వ్యతిరేకంగా తాము ఏమీ చేయబోమని శ్రీ రెడ్డి హామీ ఇచ్చారు

ఉపాధ్యాయులకు రెండు సంఘాలు వుండ్రం ఎలనేన అవసరం లేద ఆయన స్పష్టం చేశారు. తాము ఒకసంఘం వుండడానికి అనుకూలురమని చెబుతూ, తాము ఏ సంఘాన్ని గుర్తించడం లేదనీ, ఉపాధ్యాయుల సంఘాలనీ, ఒకటిగా చూస్తామని ఆయన అన్నారు.

విద్యా ప్రమాణాలు, క్రమ శిక్షణలో ఉస్మానియా విశ్వవిద్యాలయం దేశానికి ఆదర్శ ప్రాయం కావాలని ఆయన పేర్కొన్నారు.

అంతకుముందు సంఘం అధ్యక్షుడు శ్రీ కె. కె. నాయర్ స్వాగతం చెప్పారు.

కంబోడియాచే అమెరికా వాణిజ్య నౌక పట్టివేత

వాషింగ్టన్, మే 12 : అమెరికా పతాకగల నౌక ఒకదానిని కంబోడియా నౌకదళానికి చెందిన ఒక నౌక అంతర్జాతీయ జలాలలో పట్టుకుని బలవంతంగా కాంపాంగ్‌సీమ్‌కు తీసుకువెళ్లినట్టు అధ్యక్ష భవనం నేడు ప్రకటించింది.

ఈ వార్త వినగానే శ్రీ ఫోర్డు జాతీయ భద్రతామండలిని కలుసుకున్నారు. ఆ వేడుపై ముందు కాబ్బలు జరిపి కంబోడియా నౌకా దళం నౌకనుంచి సాయి ధదలవారు దానిని ఎక్కించట్లు తెలియచెప్పిందని అధ్యక్ష భవనం పత్రికా కార్యదర్శి రాన్‌నెస్సార్ తెలియచేశారు.

అధ్యక్షుడు ఫోర్డు దీనిని బందిపోటు చర్యగా భావించారు. ఆ నౌకను వెంటనే విడుదల చేయవలసిందని లేనిచో తీవ్ర ఫలితాలను ఎదుర్కోవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

గుజరాత్‌లో నామినేషన్లు

అహమ్మదాబాదు, మే 12 : గుజరాత్ శాసన సభ ఎన్నికలకు ఇంత వరకు 187 మంది అభ్యర్థులు తమ అభ్యర్థిత్వ పత్రాలు దాఖలుచేశారు. వీటిలో ఇండిపెండెంటులే ఫైచేయిగా కనిపిస్తున్నది. మొత్తం 79 మంది ఇండిపెండెంటు తమ అభ్యర్థిత్వ పత్రాలు దాఖలు చేశారు.

ఇందులో పాతకాంగ్రెస్, కిసాన్ మజ్దూర్ లోక్ పక్షం అభ్యర్థులు చెరి 38 మంది, జన సంఘం వారు 12 మంది, కాంగ్రెస్ 9, డి. ఎల్. డి. 5, భారత రిపబ్లికన్ పార్టీ 3, ఎస్. ఎల్. వో. 2. కమ్యూనిస్టుపార్టీ ఒకరు ఉన్నారు.

ప్రకాశంజిల్లా ఎన్నికలో డబ్బు సంచు లెవరివి? చీరాల ఎం. ఎల్. ఎ. కోటయ్య ప్రశ్న

చీరాబాద్, మే 13 : ఒంగోలుజిల్లా పరిషత్ ఎన్నికలు డబ్బు సంచులు మంత్రుల సంకుబడులు పరిపాలనా యంత్రాంగపు సంకుబడులు ఎవరి పక్షాన పని చేసాయో జిల్లా అంతటికీ తెలుసునని దాన్ని గురించి ఎంత తక్కువగా మాట్లాడితే పార్టీ శ్రేయస్సుకు అంత మంచిదనీ చీరాల శాసనసభ్యుడు శ్రీ జి. కోటయ్య ఒక ప్రకటన చేశారు.

ఈ సందర్భంలో శాసన సభ్యులు శ్రీ ఎమీర్ బేగ్ డబ్బు సంచులను గురించిప్రస్తావించటం హాస్యాస్పదంగా వుందని ఆయన అన్నారు.

జిలా పరిషత్ అధ్యక్షతకు కాంగ్రెస్ అభ్యర్థి సేరిలు ఒక అభ్యర్థిని అడిహాక్ ప్రజిడెంట్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిర్ణయించిన తీర్పుపై సి. జి. సి. సి. విచారణను తాము డిమాండ్ చెస్తున్నామని శ్రీ కోటయ్య అన్నారు.

ప్రకాశం జిల్లాకలెక్టర్ కాంగ్రెస్‌ఎన్నికల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను తెలుసుకోవలసినదిగా జిల్లాలోని సీనియర్ కాంగ్రెస్ రిజిస్ట్రేటర్లు అర్థించినా సి. సి. సి. అధ్యక్షుడు ఆ అభ్యర్థులను త్రోసిపుచ్చి నిరంకుశంగా వ్యవహరించారని బహుశః యింధుకు మంత్రి వారి యిరువురు నలుకబడే కారణమై వుంటుందనీ అయన అన్నారు.

మంత్రులు, ప్రభుత్వ యంత్రాంగపు ఎంత సలుకుబడి వినియోగించినా పీ. సి. సి. ఎన్ని తీవ్ర ప్రయత్నాలు చేసినా అధికార అభ్యర్థిగా పిలువబడుతున్న వ్యక్తి వోడిపోవటం అధికారంలో వున్నవారికి కనువిప్పు కలిగించాలనీ, రాష్ట్రంలోని రాజకీయ వాస్తవాలను వారు గుర్తించి పార్టీ శ్రేయస్సు దృష్ట్యా సీనియర్ కాంగ్రెస్ వాదులందరి సహకారాన్ని వారు అర్థించాలనీ శ్రీ కోటయ్య విజ్ఞప్తి చేశారు.

రాత్రి 7 గంటలకే దుకాణాల మూత: వ్యాపారులఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 12: దుకాణాలను ప్రతిరోజు రాత్రి 7 గంటలకే మూసివేయాలనే ప్రతిపాదనను అమలుచేయవలదని, అలా చేయడంవల్ల వినియోగదారులు, వ్యాపారులు కూడా అసౌకర్యానికి గురి కాగలరని, ఆంధ్రప్రదేశ్ జనరల్ స్టోర్స్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. ఎల్. ఎల్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాతుకూరి సాంబశివరావు నేడు కార్మికశాఖ జాయింట్ కమిషనర్‌కు సమర్పించిన వినతిపత్రంలో అభ్యర్థించారు.

ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపారులు, దుకాణాలు, సంస్థల చిత్రాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారని, సిబ్బంది హక్కులను నెరవేరుస్తున్నారని, కాబట్టి విద్యుత్‌కోత దృష్ట్యా రాత్రి 7 గంటలకే దుకాణాలు మూసివేయాలనే ఉత్తర్వు అమలు చేయరాదనీ నిర్యుల్ సరఫరా తగ్గితే మెరుగు పడగలదని ఆ వినతి పత్రంలో వివరించారు.

వ్యాపారం సాధారణంగా సాయంత్రం వేళ్లలో బాగా జరుగుతుందని తెల్పారు. 7 గంటలకే దుకాణాలు మూసివేస్తే పని చేయుదారులకు యిబ్బంది కలుగుతుందని తెలియ జేశారు.

జాయింట్ కమిషనర్ సానుభూతంగా విన్నారని సమ, 4 గం పర్యాలు తీసుకోగలమని హామీ యిచ్చారు.

ఆర్మూర్, మే 12: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ సందాయితీ ఎమితిలోని గ్రామ సందాయితీలుంటి మారు శాఖ సిబ్బంది మూకుమ్మడిగా బ్యాక్ కెలరేషంలో ఆపివేసి రాజ్యాన్నారు. ఈ సమస్యను సంఘం సభ్యులందరూ శ్రీ కె. సత్యనారాయణ కృషిని సమర్థించి ఒక ప్రకటన చేశారు.

పిఠాపురంవద్ద రైళ్ళ తనిఖీ: బియ్యంపట్టివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 11 : కాకినాడ నిఘా విభాగం సిబ్బంది ఈనెల 5వ తేదీన పిఠాపురం వద్ద నర్సాపురం—వాల్తేరు ప్యాసెంజర్ రైలును తనిఖీచేసి డొంగరవారి దారులు పదిలిపోయిన 2700 రూపాయిల విలువగల 12.02 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనపరచుకున్నారు.

అదేరోజున పిఠాపురం స్టేషన్‌లో విజయవాడ—వాల్తేరు ప్యాసెంజర్ రైలును వారు ఆకస్మికంగా పరిశీలించి 14600 రూపాయల విలువగల 64.82 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

నర్సాపురం—బూదాపాడ్ పిల్లకాలువను అదేరోజున నిడదవోలు స్టేషన్‌లో తనిఖీచేసి 3400 రూపాయల విలువగల 15.06 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు.

నెల్లూరు సహా సిబ్బంది మే 5న నెల్లూరు జిల్లా చెట్టిగుంటూరోని ఛానిట్టిమ్మ లైసెన్సు మిల్లును తనిఖీచేసి, 61400 రూపాయల విలువగల 277 బస్తాల బియ్యాన్ని 412 బస్తాల ధాన్యాన్ని పట్టుకున్నారు. మిల్లు యజమాని కె. కనకయ్యను అరెస్టు చేసి, నెల్లూరు 11 టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసును నమోదు చేశారు.

అమెరికాతో సంబంధాల అభివృద్ధి: భారత్ ఆకాంక్ష

న్యూయార్క్, మే 12: 'అమెరికా పౌరుడి స్నేహితులు ఆయుధాలు అమ్మడంపై ఢిల్లీలో భారతకు నిరసనలు వున్నా అమెరికాతో సంబంధాలు మెరుగు పరచుకోవాలనే ఆకాంక్ష మాకు వున్నది' అని విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ అన్నారు.

రాయబారులు సమావేశానికి హాజరై కింగ్ ఫిషర్ నుండి స్వదేశానికి వెళ్తూ శ్రీ చవాన్ నేడిక్కడ కొద్ది సేపు ఆగారు.

శ్రీ చవాన్ భారత అణ్యశక్తి సంస్థ ప్రధాన కార్యదర్శి డా. కుర్దీ అర్జ్ హిందు కలుసుకొని చర్చించిన అంశాలు, ఇండోచైనా, పశ్చిమాసియా, స్పెయిన్ సమస్యలు గురించి చర్చలు జరిపారు.

శ్రీ చవాన్ విదేశాంగమంత్రి అయిన పిదప డా. కుర్దీహిందు కలుసుకోవటం యిదే ప్రథమం. చర్చలు ఒక గంటసేపు జరిగాయి.

వాతావరణం

హైదరాబాదు, మే 12:

ఆంధ్ర కోస్తాపరికు సమీపంలో కన్నుగీటి ఉంటుంది. దాని ఉపరితలంలో సూర్యుని నీడా తగలదు.

లుప్తదేశ పరిస్థితి —41 సెం. గ్రేడు.
లుప్తదేశ పరిస్థితి —28 సెం. గ్రేడు.
గరిష్ట లేదు —18శాతము.
వర్షపాతం లేదు.

అరుణాచల్‌ప్రదేశ్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, మే 12: అరుణాచల్ ప్రదేశ్ కు శాసన సభను, మంత్రివర్గాలను ఏర్పాటు చేసే బిల్లును రాజ్యసభ యిదివరకే ఆమోదించింది.

బిల్లును లోక్‌సభ యిదివరకే ఆమోదించింది. ఈ బిల్లు ద్వారా అరుణాచల్ ప్రదేశ్‌కు లోక్ సభలో ప్రాతినిధ్యం కూడా కలుగుతుంది.

బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహమద్ (ప్రకటన) ఈ రోజు ఉదయం, రాజ్యసభ ఆమోదించిన బిల్లు ప్రకారం ఈ ప్రాంతానికి ఎన్నికలు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.

రాష్ట్రపతి పాలనలో వున్నప్పుడు ఈ ప్రాంతానికి సంబంధించిన చట్టాలు రూపొందించడానికి పార్లమెంటు సభ్యులు ఎన్నికయ్యే వరకు ఈ ప్రాంతానికి ఒక సలహా సంఘం ఏర్పడుతుందని అన్నారు.

ఈ సంఘం సభ్యులు ఎవరు అనే విషయం ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు.

ఈ సంఘం సభ్యులు ఎవరు అనే విషయం ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు.

భారత ప్రత్తి సంస్థకు నిధుల కొరత: రామానుజం వివరణ

హైదరాబాదు, మే 12: భారత ప్రత్తి సంస్థ నిధులకై మేము ప్రత్యేకించి కేంద్రం సహకారం "చేయు అప్పగించమని చెప్పి బయపడుతున్నాము" అన్న పాయింటు గురించి చేస్తుంటాము విధంగా ఉన్నదని లేదని అధ్యక్షుడు శ్రీ రామానుజం అన్నారు.

ధరలో సంబంధి ప్రత్తి రేటులు.900 కోట్లు కాగా భారత ప్రభుత్వం తగ్గింపుకు సహకార్యపు నిధులు రు. 10 కోట్లు సమాప్తమయినవి శ్రీ రామానుజం వివరించారు. దీనికి కనీసం 100 కోట్లవ్వాలని తాము కోరినట్లు తెలియ చేశారు.

రాష్ట్రంలో ప్రత్తి సంస్థ చేస్తున్నప్రత్తి కొనుగోళ్ళు వివరాలను ప్రభావాన్ని కట్టిపెట్టి లేక పోయాయన్నారు. 6.5 లక్షలబేళ్లలో 4 మిలియన్ ప్రత్తి మాత్రమే కొనుగోలు చేయబడినదని. కనీసం రు. 100 కోట్లుకు పెట్టుబడి అవసరమని అన్నారు. ప్రత్తి ధరలు పెరుగుదలకు సాధ్యమైనంత ధరలు నిర్ణయించడం జరిగిందని అన్నారు.

ప్రత్తి ధరల నిర్ణయంలో రాష్ట్రప్రభుత్వం తగ్గించడం అవసరం పడినప్పుడు. వారికి ప్రతినిధులనుగా ప్రత్తి ధరలు కొన్నింటిని నిర్ణయించడం జరిగిందని సమాధానం ఇచ్చారు.

ప్రత్తి ధరల నిర్ణయంలో రాష్ట్రప్రభుత్వ సలహా సంఘం వారు ఇచ్చిన సలహాలు పాటించడం జరిగిందని అన్నారు.

బళ్లారి - రాయదుర్గం పాసింజరు

రాయదుర్గం, మే 12: గత సంవత్సరం డిసెంబరులో బళ్లారి, రాయదుర్గం పాసింజరు ఈ నెల నుండి పొడిగించి రోజులు నడుపబడుతుందని అట్టిగా సుధ్ధ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ రాజన్ ప్రకటించారు. ఈ పాసింజరువల్ల ఎవరికీ ప్రయోజనం లేదని, మామూలుగా ప్రతిరోజూ నడపాలని రైల్వే ప్రయాణికుల సంఘం తరఫున శ్రీ నిస్సాణి రంగారావు కోరుతున్నారు.

భారత్‌చే రెండవ అణుపాటవపరీక్ష అమెరికా కథనం

న్యూయార్క్, మే 12 : భారత దేశం రెండో అణుపరీక్షను ప్రయోగించడానికి ఏర్పాటు చేస్తున్నదని "న్యూస్‌వీక్" మేగజైన్ తాజా సంచికలో తెలియ జేయబడింది.

ఈ వార పత్రిక ఆమెరికన్ రాష్ట్ర సమాచార సేకరణ విభాగం వారు తెల్పిన సమాచారాన్ని ఉదహరిస్తూ ఈ విషయాన్ని తెలియ జేసింది.

గయ్యాళి భార్య పోరు పడలేక లారీ డ్రయివరు ఆత్మహత్య

(స్వకీయ విలేఖరి)

కొత్తగూడెం, మే 12 : ఇక్కడికి 41 కిలోమీటర్ల దూరంలో ఉన్న యెల్లందు బొగ్గు పట్టణంలో ఒకవ్యక్తి తన గయ్యాళి భార్య పోరు పడలేక ఆమెతో పేగలేక ఆత్మహత్య చేసుకున్నాడు. 28 ఏళ్ళ ఈ ముస్లిం యువకుని పేరు సయ్యద్ హుసేన్.

సారాలో నిల్లుకుమందుకలుపుని తాగిన కారణంగా అతను మరణించాడు. అతనికి ఇద్దరు పిల్లలు, ఒక చెల్లెలు, తల్లి వున్నారు. సింగరేణి కాలరీస్ యెల్లెందు డివిజన్‌లో లారీ డ్రయివర్‌గా పనిచేస్తూ వుండేవాడు.

అతనిభార్య శ్రీమతి ఇక్బాల్ బేగంపుట్టిలు నూటిపేడు. అయితేళ్ళ క్రితం వీరిద్దరికీ వివాహమైంది. చాలాకాలంగా ఇద్దరికీ మనస్పర్థలు వస్తూ వున్నాయి. అన్నమాటం కీచులాడుకుంటూ వుండేవారు. కీచులాట తుదకు అతని మరణానికి దారితీసింది.

అతని ప్రావిడెంటు ఫండు డబ్బును ఇద్దరు పిల్లలు, చెల్లెలు పేర రాశాడు. మృతుని జేబులో 'టిసీజ' సీసా దొరికింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

గంగాబిషన్‌బస్తీలో ఒకవ్యక్తికికత్తిపోట్లు

కొత్తగూడెం, మే 12 : స్థానిక గంగాబిషన్ బస్తీలో ఈనెల 5వ తేదీ రాత్రి శ్రీ గాంధ్ర రాములు అనేవ్యక్తిని కొందరు దుండగులు దారి కాచి కర్రలతో కొట్టి గాయపరిచారు.

గాయపడిన రాములును కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అతని తలకు నుదిటి మీద మరియు కుడి చేయి పుర్వాలు. ఈ సందర్భంగా అనుమానంగా బయటుప్పు గాజులరాం అనే వ్యక్తిని పోలీసులు అదుపు చేశారు. దాని, పరువాత చేయిలు మీద ఎదురు దాడి చేశారు. టౌన్ సబ్ ఇన్స్పెక్టరు శ్రీ బి. బాలయ్య దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

టైరును పరీక్షిస్తుండగా లారీక్రింద పడి క్లీనరు మృతి

(స్వకీయ విలేఖరి)

సిద్దిపేట, మే 12 : ఇక్కడికి 15 కిలోమీటర్ల దూరంలో వున్న కొమరవెల్లి ఆర్. టి. సి. స్టేజ సమీప

గంటల పంచాంగం

శ్రీ రాక్షస నం. వైశాఖ శుద్ధ విదియ 1975 మే 13 మంగళవారం
అస్త్ర విదియ ప.12.20,రోహిణి2.02 వర్జ్యం ఉ. 5—56 ల 7—33కు. దుర్ముహూర్తం సా. 7—37 ల 9—23 కు.
1975 మే 14 బుధవారం
అస్త్ర తదియ ప. 11.34,మృగశిర ప.1.57,వర్జ్యం రా.10.12ల11.46కు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములు కెల్లన్.
(మహాభారతము)

శ్రీ రాక్షస నం. వైశాఖ శుద్ధ విదియ
మంగళవారం

రాష్ట్రాల ఉమ్మడి యత్నం

—:o:—

బియ్యం, మంచినీరు కావాలని పొరుగు రాష్ట్రాలు చేసే అభ్యర్థనలను సానుభూతితో పరిశీలిస్తామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారు మద్రాసులో చేసిన ప్రకటన ఆయన ఔదార్యాన్ని వ్యక్తం చేస్తున్నది. పొరుగు రాష్ట్రాలలోని తమ సోదరులు బాధపడటం సహించబోమనీ, మౌనం వహించి కూర్చొనమనీ కూడా ఆయన చెప్పటం సహృదయతకు నిదర్శనంగా వుంది. కాని ఆయన అశించిన విధంగా సహాయం జరగడానికి కొన్ని అనుకూల పరిస్థితులు ఏర్పడాలి. కృష్ణా, నదీజలాల పంపిణీపై అంతర రాష్ట్ర వివాదాలు బచ్‌వత్ సంఘం పరిశీలనలో వున్నాయి. దీని తుది తీర్పు జూలై ఆఖరుకు రాగలదని ఆశిస్తున్నారు. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ వాటాకు రాగల కృష్ణా నదీ వున్నాయి. మదరాస్ నగరానికి యీ జలాలను తరలించేందుకు కాగల ఖర్చులు, యిందుకు త్రవ్వవలసిన కాలువల ప్రాంతంలో నీటి వనరుల ఏర్పాటు, అందుకు అవసరమైన నిధుల సంగతులు వున్నాయి. ఇందులో కేంద్రప్రభుత్వ సహాయ సహకారాలు తప్పనిసరిగా అవసరం అవుతాయి. వాటిని పొందటానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రభుత్వాలు కలిసి ప్రయత్నించవలసి వుంటుంది. ఇక ఆహార ధాన్యాల సప్లయిలో కూడా యిరుగు పొరుగు రాష్ట్రాలు సహకరించుకొనడంలో కేంద్రం అనుమతి విధిగా అవసరం అవుతున్నది. కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఆదివారంనాడు కలకత్తాలో కూర్చొడుతూ రాష్ట్రాలకు అదనపు ఆహారధాన్యాల సప్లయి ప్రస్తుతం సాధ్యపడదని స్పష్టం చేశారు మిగులు రాష్ట్రాలలో ఆహార ధాన్యాలను తరుగు రాష్ట్రాలు కేంద్రం అనుమతితో కొనవచ్చును కాని, ఆ మేరకు కేంద్రంనుంచి పొందగల కోటా తగ్గుతుంది అని గట్టిగా చెప్పారు. అందువల్ల యిరుగు పొరుగు రాష్ట్రాల మధ్య సహాయపు ఏర్పాట్లు జరగడంలో కూడా కేంద్రప్రభుత్వం విధానాలకు లోబడి వ్యవహరించవలసివుంటుంది. అందువల్ల కేంద్ర విధానాలు రాష్ట్రాల స్వయం కృషికి సహాయపడే విధంగా మార్పు చేయించడానికి సమిష్టిగా రాష్ట్రప్రభుత్వాలు ప్రయత్నించవలసివుంటుంది. ఆంధ్రప్రదేశ్‌నుంచి బియ్యం, సింగరేణి బొగ్గు, తమిళనాడునుంచి నైవేలి, కల్పాక్కమ్ కేంద్రాల విద్యుత్ సప్లయి, కృష్ణా, పాలారు నదీజలాల వినియోగంపంటి వానికి ఉమ్మడి వినియోగపు ఏర్పాట్లు జరగడంలో ఉభయ రాష్ట్రాల ప్రజలకు ఎంతో సహాయం జరగగల అవకాశాలు అనేకం వున్నాయి. కేంద్రం సహాయంతో వానిని పొందడానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రయత్నించడం మంచిదని చాలామంది భావిస్తున్నారు. తమ సోదరులు బాధపడుతూవుంటే మౌనం వహించి జలాలను ఆంధ్రప్రాంతంలో, కూర్చొనమని శ్రీ వెంగళరావుగారు అందులోను రాయలసీమ ప్రాంతంలో మద్రాస్ సభలో చేసిన ప్రకటన వినియోగించవలసిన సమస్యలు యీ భావాలను బలపరుస్తున్నది.

ప్రగతిశీలక శక్తుల కొత్త రాజకీయ ఉద్యమం

— యువజనకాంగ్రెస్ అధ్యక్షుని సూచన

కొట్టాయం, మే 12 : శ్రీ జయప్రకాశ్ నారాయన్ ఉద్యమం ప్రజాస్వామ్యానికి నిజమైన ప్రమాదకారి అని, ఆర్థిక సంబంధమైన కార్యక్రమాలను త్వరితం చేస్తే ఈ శక్తులను ఎదుర్కొనగలుగుతామని పార్లమెంటు సభ్యుడు, అఖిల భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ప్రియరంజన్ దాస్ మున్షీ నేడిక్కడ పేర్కొన్నారు.

కొట్టాయం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ, నిరుద్యోగం పెరుగుదల కారణంగా యువజనులలో నిస్పృహ ఏర్పడిందని ఆయన అన్నారు. జయప్రకాశ్ ఉద్యమంలో యువజనులు చేరినా చేరకపోయినా, ఉద్యమంలో చాలా భాగానికి యువజనులలో నిస్పృహతో ప్రత్యక్షంగా గాని పరోక్షంగాగాని సంబంధం వున్నదని ఆయన వివరించారు.

అభివృద్ధి నిరోధక శక్తులను ఏకాకులను చేయడానికి అన్ని ప్రగతిశీలకశక్తులను సమీకరించి కొత్త రాజకీయ ఉద్యమం సాగించే పిలుపునిచ్చే ఉద్యమం జరిగినట్లుయితే మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీలోని ప్రగతి కాముక శక్తులు, మార్క్సిస్ట్ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న, సిద్ధాంతికంగా భిన్నమైన విధానంవల్ల నిస్పృహకు లోనైన యువజనులు, విద్యార్థులు కాంగ్రెస్‌లోని ప్రగతిశీలక శక్తులతో చేరుతారని ఆయన చెప్పారు.

విద్యావంతులయిన యువజనులు గ్రామప్రాంతాలకు తిరిగి వెళ్లండుకు గాను, ప్రభుత్వ వ్యవసాయ కార్యక్రమాన్ని స్వయం సాయిక పరిశ్రమలు ప్రాతిపదికగా పునర్వ్యవస్థీకరించాలని ఆయన కోరారు.

కేరళలోని ఐక్యసంఘటన అధికారంలో వుండడంకోసం శాసన సభ్యుల్ని కొనడం ఆపేది జరగలేదని ఆయన చెప్పారు. కాని ప్రజల ప్రయోజనంకోసం ప్రభుత్వం అధికారంలో కొనసాగాలని వ్యక్తులుగాని భావిస్తే, వారిముద్దతు తీసుకోవడంవల్ల తప్పేమీ లేదని ఆయన తెలిపారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమ లక్ష్యాల సాధనలో వైఫల్యం

న్యూఢిల్లీ, మే 11 : కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో నిర్ణయించబడిన లక్ష్యాలకు జరిగిన పనికి మధ్య చాలా తేడా వుందని 1975—76 కు సంబంధించి ఆరోగ్యశాఖ వారు ప్రకటించిన ఒక పత్రంలో వెల్లడించబడింది.

1968—69 లో నెయ్యికి 39 పుట్టుక రేటును 1973—74 నాటికి 32 కు తగ్గించాలని నిర్ణయించారు. ఈ లక్ష్యాన్ని సాధించటానికి 280 లక్షల జతలను కుటుంబ నియంత్రణ కార్యక్రమం క్రింద తీసుకొని రావాలని నిర్ణయించారు. 150 లక్షల ఆపరేషన్ల ద్వారానూ, 66 లక్షల లూపుల వాడకం ద్వారానూ, 100 లక్షల మందిచే యితర విధాలైన గర్భనిరోధ సాధనాలు వాడించటం ద్వారానూ ఈ లక్ష్యాన్ని అందుకోవాలని నిర్ణయించారు.

అయితే నాల్గవ ప్రణాళికా కాలంలో 90 లక్షల ఆపరేషన్లు మాత్రమే జరిగాయి. 21 లక్షల లూపులు మాత్రమే వాడబడ్డాయి. గర్భనిరోధానికి సంబంధించిన ఇతర మార్గాలను అనుసరించిన వారు 30లక్షల మంది మాత్రమే.

సంతానోత్పత్తి అనువైన వయసులో గల జతలలో 163 లక్షల జతలు అంటే 15.6 శాతం మాత్రమే ఏదో ఒక గర్భనిరోధ పద్ధతిని అవలంబించాయి.

హుమ్‌సు ఘాలిబ్ అవార్డు

న్యూఢిల్లీ, మే 12: ప్రముఖ ఉర్దు కవయిత్రి శ్రీమతి ఫ్మైదా టాగ్‌తాయ్‌కి మొట్టమొదటి 'హుమ్‌సు ఘాలిబ్ అవార్డు' అభించింది. ఘాలిబ్ ఇన్‌స్టిట్యూట్‌కి సంబంధించిన డ్రామా గ్రూప్ వారు ఏర్పాటు చేసిన ఈ అవార్డు వాటుక రచనలో నిష్ణాతులైన వారికి లభిస్తూ వుంటుంది. ఈ బహుమతి విలువ మొత్తం రు 5,000 కాక మెడలు, పద్మాన పత్రం లభిస్తుంది.

కొల్లేరు సహకార వ్యవసాయ సంఘముల పరిస్థితి

48,000 ఎకరముల విస్తీర్ణము గల కొల్లేరు భూమి పూలిచా జిల్లా నుండి డిసెంబరు వరకు నీటిలో మునిగియుండును. ఆ నీటిముంపు తొలగిన అనంతరం ఆ విస్తీర్ణము 'దాళవా' సాగున కుపయోగపడును. ఆకు మళ్ళువేసి ఆకు పెంచి నాట్లు వేయునరికి 'నూర్చి మాసాంతమగును. ఈ భూములకు నీరు పుష్కలంగా నీరెలేనందునకొల్లేరులోని నీరే ఎత్తి సాయపరచి యుండును. సగటున ఎకరానికి 15 బస్తాలు ఫలసాయము దిగుమతి యగును. గాని, వ్యవసాయ ఖర్చులు అధికమగుచుండును. ఇప్పటి రైతులు నిరుపేదలనందువలన భాగ్యవంతులు మోరు నుర్థింపుమా గిట్టుబాటు చేయుటకు, ఇంజనులు తెప్పించుటకు చాలా డబ్బు వ్యయమగుచుండును.

పేద రైతుల సహాయార్థము, భాగ్యవంతుల ప్రమేయము లేకుండా చేయుటకు సహకార సంఘములు ఏర్పాటుచేయబడినవి. మొదటి సరవతి సంఘము కైకలూరు తాలూకా, భుజబల పట్టణములో 1958 వ సంవత్సరములో నెలకొల్పబడినది. మరొకటి పశ్చిమ గోదావరి జిల్లాలో 'కలపల్లి' లో స్థాపించబడినది. ఇప్పుడు కైకలూరులో 75 సంఘములు ఉన్నవి. 8000 ఎకరములు వారు కౌలుకు తీసికొనినారు. 5000 భూములు లేని నిరుపేద వ్యవసాయదారులు ఆ సంఘములో సభ్యులుగా నున్నారు. హరిజనులు, అగ్నికుల క్షత్రియులు అయిన వీరి జీవితాధారము వ్యవసాయము, చేపలు పట్టుట, బాతులను పెంచుట.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సుమారు రు. 10.000 ఒ ప్రతి సంఘమునకు అప్పిచ్చినది. మరియు మచిలీపట్నములోని 'కృష్ణా కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు' అప్పిచ్చుటకును ఏర్పాటులు చేయబడినవి. ఈ సంఘములు బాగా నమిర్ణ వంతమై పని చేసి సంఘ సభ్యుల అభివృద్ధికి తోడ్పడినవి. 1969 లో వచ్చిన తుపాను నష్ట చాలా నష్టము సంభవించిరు. 50 లక్షల విలువ గల పైరు నాశనమైనది. దరిమిలా 2 సంవత్సరములలో తెగుళ్ళ వలన, నీరు సరుపరా కానందున పైరులు బాగా వృద్ధి చెందలేదు. గత సంవత్సరములో మిగులు కాలువల మరమ్మత్తులు జరుగుచున్నందున ఈ భూములు సాగుచేయుట కవకాశము కలుగలేదు. 3 సంవత్సరములు ఎరువునగా నష్టం కలిగినందున సంఘ సభ్యులైన 5,000 ప్రజలు నిరుద్యోగులైనారు. ప్రభుత్వ మునకు బట్టవలసిన బ్యాంకు రెవిన్యూ ఇతరు ఋణములు, కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బాకీ కట్ట లేదు.

ది. 17—6—1974 వ తేదీన సరవతి శాసనాత్యులు బత్తిన సుబ్బారావుగారు, కో—ఆపరేటివ్ రిజిస్ట్రార్ లక్ష్మణరెడ్డి కొల్లేరు సందర్శించి బ్యాంకు లను అప్పులు ఈయవలసిందని ఉత్తర్వులిచ్చిరి. కృష్ణా కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు గట్టు వేయుటకు అప్పు ఆరువందల వేలును, వ్యవసాయ ఖర్చుల నిమిత్తం రు. 180 ల చొప్పున అయిన మొత్తము రు. 8 లక్షలు. ఇంతవరకు ఏంజారు చేసిన అప్పులలో సగము మాత్రమే బట్వాడా చేయబడినవి. సర్కారు ఉత్తర్వులు రాకందున మిగిలిన సగము బట్వాడా చేయబడలేదు. ఈ ఏడు కొట్టు దిగుబడి నిచ్చు రిన్నీ, జయ, 4—14 మొదలైన రకములు నాటినారు. అందువలన ఎకరానికి రు. 600 ల ఖర్చు అగుచున్నది. కృష్ణా జిల్లా కలెక్టరు గారు ఎరువులు, కార్బులు మీద యుంటుల కేర్పాటుచేసియున్నారు. కాని సరవతి సంఘములు డబ్బు లేనందున ఎరువులను కాని, క్రిమి సంహారక మందులను గాని కొనలేక పోయినారు. లోగడ అప్పులిచ్చే ధనికులు సొసైటీ ఏర్పడినందున సహాయము చేయలేదు.

ఈ సరవతి సంఘములన్నియు ది. 5—4—75 వ తేదీన కైకలూరులో సమావేశమై వారి ఇబ్బందులను రెవిన్యూ అధికారులకు, వ్యవసాయ శాఖవారికి, సరవతి సంఘము వారికి నివేదించుకొన్నారు. కో—ఆపరేటివ్ స్పెషల్ ఆఫీసరు గారు గవర్నమెంటు వారి హామీ లేని సమ్మె చుట్టుకు నీరు పడదని చెప్పారు. విద్యుత్ శాఖ వారు గత సంవత్సరము జారీ చెల్లించనందుకు విద్యుచ్ఛక్తిని నిలిపివేయబడినది. ఇంజనులో సూరా లేనందున పని చేయుట లేదు. ఇంజను కామందులు తమ కిచ్చే యివ్వలేదని ఇంజనులను నిలిపివేసినారు. సకాలములో అప్పుగా ధనము లభించనందున 400 ఎకరముల భూమి బంజరుగా నిడిని పెట్టబడను. సాగైన భూమిలో పైరు ఎరువులు మందులు లేనందున అభివృద్ధి చెందు అవకాశమే లేదు.

సర్కారు వారి బ్యాంకు వెంటనే ఉత్తర్వుల నివ్వ వలసినదిగా కోరుటకు గాను విజ్ఞప్తి చేయుటకు ప్రతినిధులను పంపుటకు తీర్మానించారు.

—దినవహి ప్రభాకరరావు.

ప్రపంచ తెలుగు మహాసభల సంచికలను తగ్గింపు ధరలకు అందజేయవలెను

ఆర్యా, తెలుగు ప్రజలు నోళ్ళత్కంటా తరతరాలుగా ఎదురు చూచిన ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతముగా ముగిసిన ఈ తరుణంలో చర్చాగోష్ఠుల సారాంశము ప్రతినిధులు వెలువుచ్చిన భావములు, ప్రచురించి సర్వ జనులకు అందుబాటులో ఉంచునట్లు రాష్ట్రంలోని గ్రంథాలయములకు, సారస్వత, సాంస్కృతిక సంస్థలకు అందజేయవలసినదిగా కోరుచున్నాను.

మహాసభల సందర్భమున వెలువరించిన ప్రత్యేక సంచికల నేలలు సామాన్యులకు అందుబాటులో లేనందున ప్రతినిధులు నిరుత్సాహపడి వెళ్ళుచున్నారు. కాపురు లు. 25.00 లు ప్రతినిధి రుసుము చెలించిన ప్రతినిధులకు, సాహిత్య సంస్థలకు ప్రత్యేక సంచికలు తగ్గింపు ధరలకు అందజేయవలసినదిగా మహాసభల నిర్వాహకులకు పత్రికా ముఖముగా విన్నవించి వేయుచున్నాను.

బత్తుల వెంకటరమిరెడ్డి, సభ్యుడు జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం.

ఎవరి పండుగ ఇది

ఆర్యా, 12.4.75 తేది ఆంధ్రపత్రికలో దాశరథి గారు తమ 'కాకతీయ నగరం' గేయంలో,

'పూరంతా ఒకవైపు, ఉరిపిక్కొ
ఒక వైపు
ఎవరి పెండ్లియని దీనిని బహుళ్క
రించ తలపు?

అంటరివీ మహాసభలు, అందరిదీ పండుగ ఇవి వద్దనుకునే వారి బ్రతుకే ఒక పండుగ"

అని అన్నారు

అర్జునప్రసాదరావు నెల్లూరు జిల్లా

సిఫారసు-బాధ్యత

ఆర్యా, లఘు పరిశ్రమల అభివృద్ధి శాఖ (లేక స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వారు ఇసుము ఉక్కు సరుకు ఇవ్వమని సిఫారసులు చేస్తున్నారు కాని పరిశ్రమలవారికి అవి దొరకటం లేదు. రికమెండ్ చేసే వారు ఇచ్చేటి బాధ్యతకూడా తీసుకోవాలి.

తమ్మిన నాగేశ్వరరావు, ప్రాంతీయ ఉక్కు, ఇనుము తయారీదారుల సంఘం అధ్యక్షులు, కొత్తపేట, (జమ్మిదొడ్డి వద్ద), విజయవాడ—1

అనుగుణంగా లేదు

ఆర్యా, శ్రీమతి గోపు అరుణగారి "... హైద్రాబాదులో తెలుగు భాష దుస్థితి" (ఆంధ్రపత్రిక 17.4.75) చదివాను. ఆమె అనుభవాలలో అతిశయోక్తి లేనప్పటికీ, ఆక్రోశ పడవలసిన అవసరం లేదు. ఆమె అలా ఆక్రోశపడ లేదనటానికి వ్యాసంలోని చివర పదాలే నిదర్శనం. "అలా అని నేను ఉర్దూను పంచవలచటం లేదు— దానికిచ్చే విలువ దానికివ్వాలి. కాని మోతాదు మించిపోకూడదు"

నా అనుభవం ప్రకారం, ఈ మోతాదు నుంచి పోలేదు. క్రమేణా తగ్గుతూ వస్తూంది. నేను శ్రీకాకుళం జిల్లా వాడ్ని. నేను హైదరాబాద్‌అన్న మాటని తెలుగులో "హైదరాబాద్"అని వ్రాస్తాను. శ్రీమతి అరుణగారు"హైద్రాబాద్" అని వ్రాశారు. అంతమాత్రాన మా ఇరువురి తెలుగుతనంలో భేదముందా, ఖేదముందా?

నేను మొదటిసారిగా 1961 లో హైదరాబాద్ వచ్చాను. అప్పటి సైన్ బోర్డుల మీద తెలుగు చదివితే నవ్వు వచ్చేది. విమర్శించాలనే ఉద్దేశం కూడ ఉండేది కాదు. ఆ కాలంలో ఆ వ్యవస్థలో ఆ మాత్రం తెలుగు అక్షరాలు వ్రాసినందుకు సంతోషించాను. ఎక్కడో తప్ప ఆ 'దుస్థితి' ఈ నాడు "హైద్రాబాద్‌లో "లేదు. శతాబ్దాల తరబడి నైజాం ఒరవడిలో దిద్దుకున్న భాష వ్యవస్థ రెండు దశాబ్దాలలో పూర్తిగా మారిపోవాలంటే సులభసాధ్యం కాదు, అలా ఆశించటం కూడా అవివేకం.

నేను ప్రయాణం చేసిన ఒక ఆటో రిక్షా డ్రయివరు చెప్పిన మాటలు ఈ నాటికి పదేపదే గుర్తు కొస్తున్నవి. ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత, నైజాముకింద హైదరాబాదులో చిరకాలం బ్రతికిన తెలుగు నాళ్ళకు సరాయి దేశంలో ఉన్నంత అసంతృప్తి ఆహ్లాదం ఉండని.

వ్యక్తిగత అనుభవాలు భిన్నంగా ఉండవచ్చు. వాటిని ఆధారంగా తీసుకొని తెలుగు జాతి బాంధవ్యాలను, భావాలను కించపర్చరాదు. దేనికైన కొంత సహనత అవసరం. కాలగమనంలో అన్నీ సర్దుకుపోతవి. అందుకే తెలుగు జాతి ఈ లక్ష్య సాధనకై భారీయెత్తున ఏర్పాటు చేసే ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంలో శ్రీమతి గోపు అరుణగా "ప్రపంచ తెలుగు మహాసభలు జరిగే హైద్రాబాదులో తెలుగు భాష "దుస్థితి" వ్యాసం అంతగా అనుగుణ్యంగా లేదు.

కర్రి నారాయణరావు, పార్లమెంటు సభ్యులు, హైదరాబాదు కాంపు.

విద్యుచ్ఛక్తి అంతరాయం

ఆర్యా, డెబ్బయి అయిదు వేలు పైన జనాభా గలిగి, పెక్కు విద్యాలయాలకు వ్యాపారమునకు కేంద్రమైన ప్రొద్దుటూరు పట్టణము విద్యుచ్ఛక్తికి చాలా అంతరాయమునా వున్నది. విద్యుచ్ఛక్తి ఏ సమయములో వస్తుందో? ఏ సమయములో పోతుందో కూడా అర్థం గావడం లేదు. రాత్రిళ్ళు చాలా యిబ్బందిగా ఉన్నది. విద్యార్థులకు పరీక్షల దగరయ్యే రోజుల్లో విద్యుచ్ఛక్తి అంత రాయము మిక్కిలి శోచనీయము.

తాడల సుధాకర్, 25 306 జనంతపేట, ప్రొద్దుటూరు— 516360.

దుర్భర జీవితం

ఆర్యా, మన రాష్ట్రంలో వివిధ శాఖలలో 40 వేల మంది కంటింజెన్సీ ఉద్యోగులు పని చేయుచున్నారు. వీరికు లేబర్ యాక్టులు వర్తించవు. ప్రభుత్వ హక్కులు అసలే వర్తింపవు. వీరకు త్రిశంకు స్వర్గం చూపించుచున్నారు.

పశ్చిమ రాష్ట్రం, కేరళరాష్ట్రం, మైసూరు రాష్ట్రంలో కంటింజెన్సీ ఉద్యోగులకు నాల్గవ తరగతి ఉద్యోగులలో సమానమైన అన్ని హక్కులు యివ్వబడున్నారు. మన రాష్ట్రంలో యీ దుస్థితికి కారణం తెలియదు.

బ్లాకులలోను, తాలూకాలలోనూ, జిల్లాలలోనూ పని చేయు కంటింజెన్సీ ఉద్యోగులకు నెలల తరబడి జీతభత్యములు యివ్వుట లేదు. వీరు జీతములు లేక చాలా బాధలకు గురి అగుచున్నారు. ప్రభుత్వం వారు వెంటనే వీరకు ప్రతి నెల ఒకటవ తారీఖున జీతములు యివ్వు నట్లు చేయవలయును.

సి. పొందురంగారావు, కన్వీనరు, ఆంధ్రప్రదేశ్ కంటింజెన్సీ ఉద్యోగుల సంఘం, ఏలూరు.

ఇదినారోధ్యస్వరూపం
కేరామలక్ష్మి

తెలుగుతల్లికో ఇల్లు

ఇంకా ఏం విశేషాలున్నాయి తెలుగు మహాసభల గురించి? అంది ఒ ఎం. ఏ. తెలుగు విద్యార్థిని. అంటే యితర రాష్ట్రాల్లో తెలుగు గత కల్పించే అవకాశాలు, యిక్కడ డాక్టరేట్ చేసే సదుపాయాలు గట్రా ఏర్పాటు చేశారా? అని కాబోలు ఆ అమ్మాయి ఉద్దేశ్యం. ఇప్పట్నీ మనకి యిదివరకు వున్నవే. కాని ప్రస్తుతం వీటి ఆచరణలో అడ్డంకులు అనేకం. స్థానబలం కోల్పోయిన తెలుగు వారితో పాటు తెలుగు విద్యార్థికీ నేడిక్కడ అవకాశాలు అంతంతగానే వుంటున్నాయి. మాతృభాష తొలిభాష, ఆంగ్లం రెండవ భాషగా చేశారేగాని ఆ మాతృభాష రాష్ట్రేతరులకి కూడా ఒకటే వుంటుందన్న బుల్లి సత్యాన్ని మద్రాసువారు ఎప్పుడో విస్మరించారు.

ప్రపంచ తెలుగు మహాసభల ఫలితం బోర్డులు తెలుగులో వుండాలనడం, ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగులోనే కార్యకలాపాలు జరిపించాలనడం, ఎక్కడ చూసినా తెలుగు తప్పించి యింకో భాషకి ప్రాధాన్యం వున్నట్టు వుండకూడదనడంతో ఆగిపోకుండా వుంటే చాలు.

ఇక తమిళనాడు తమిళ భాషకు కట్టిన పట్టం, ఏ భాషావాదులూ కట్టి వుండరు. తమిళనాడులో భాషా అల్పసంఖ్యాకుల గతెల్లా వున్నా తమిళం అరు పువ్వులూ, పద్నెండు కాయలుగా విస్తరిల్లుతోంది. నీళ్ళకి కటకటలాడితేనేం గాక, యీనాడు కరుణానిధిగారు 'తమిళతాయి కోవెల' కట్టిస్తానన్నారు. అందుకు లక్షల వ్యయంతో ప్రస్తుతం వళ్ళువర్ లోటం త్వరితగతిని రూపుదిద్దుకుంటూంది. రాజకీయంగా ఎన్నెన్ని ముక్కలుగా విడిపోయినా భాష విషయంలో తమిళులు సమైక్యభావం ఎవరికీ లేదు.

కాని మన పరిస్థితి వేరు. వ్యక్తిగత రాగద్వేషాలు, మన రాష్ట్ర రాజకీయాలని, రాష్ట్ర భవిష్యత్తుని, రాష్ట్ర గౌరవాన్ని రాష్ట్రేతరాంధ్రుల మానాభిమానాలని తలవంచేలా చేస్తాయి, చేశాయి కూడా.

ఇప్పుడీ తెలుగు మహాసభలవారి తీర్మానాలు, 'మాకేం తెలియదే' అనేశారు ఢిల్లీలో పెద్దమనుషులు. ఇక వీటికి ప్రముఖస్థానాల్లో వున్న రాజకీయవేత్తలు విలువనిచ్చి సహకరించి వాటిని ఆచరణలో పెట్టడానికి కంకణ బద్ధులవుతారని గ్యారంటీ ఏది? సభల సందర్భంలో జరిగిన లోపాలు— బాధలేదు. ఏ పని పెద్దఎత్తున ప్రారంభించినా యిలాంటివి తప్పవు. కాని ఏం లాభం? మన గత చరిత్ర తెలిసిన అందరూ 'గుసుపూడి జంగాలు తల్లి కీలు కట్టినట్టు' అంటూ కొట్టిపారేస్తున్నారు. తెలుగు తల్లికో ఇల్లు ఆవసరమే—కాని దాన్ని, అందరి అభిరుచులకీ, అందరి అవకాశాలకీ, అందరి సదుపాయాలకీ అనువుగా కట్టాలని—అష్టావధానికి ఆకతిలో రూపం దాలుస్తుందేమోనని భయపడుతున్నారు— తెలుగువారి చేత, తెలుగు వారి చేరు, తెలుగు ఆవేశకావేషాలు తెలిసినవారు.

చిత్ర విచిత్రం :

'మనస్సున్న మంచి మనిషి'

జగపతి రాజేంద్రప్రసాదిగారంటా మనస్సున్న మంచిమనిషి అని ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నారంటే, అయన ఎన్ని మంచి పనులు చేసుంటారు?

తన సంస్థను అంటే పెట్టుబడిన్న పని వారలకు ఏమని చెయ్యాలనుకొన్నారు, జగపతి అదినేత. ఒక శుభముహూర్తాన స్టాప్‌కు పిలిచి వాళ్ల కోసం ఒక పర్మ చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు.

వళ్ల ఆనందానికి అవధులు లేవు. ఆయన్ను కలియుగ దేవుడన్నారు. మనుషుల్లో మాణిక్యం అన్నారు.

జగపతి స్టూడియోస్ ఎంటర్‌ప్రైజెస్ స్థాపించబడింది. "పిచ్చిమారాజు" అనేది చిత్రం ప్రారంభమయింది. మొదటి షెడ్యూలులో సెంట్ మేరీస్ చర్చి దగ్గర జరిగింది.

సమ్రాట్‌లో జరిగిన పెయింటింగ్ పెద్ద ప్రమాదాన్ని కొని తెచ్చింది. బోటు నడుస్తుండంగా ఇసుకలో ఇరుక్కుపోయింది. నాగేశ్వరరావు దూకి పడవను కాపాడియుండకపోతే. నయుపించిన పడవ నమ్మకానికి అవుతై ఉండేది.

పేరు ప్రతిష్ఠలతో నుంచక్తిగా వచ్చిన మంత్రి, రాజేంద్రప్రసాదిగారి పేరుని పెట్టడానికి కారణం అన్నారు నిర్మాత పి. ఎస్. రెడ్డి.

—శ్రీనివాస్

చిత్రసమీక్ష :

ఇష్క్ ఇష్క్ ఇష్క్

ఏమాయంది చిత్రంలో కదిలే పాట నవ్వే పాట ఉంటుందని విడయాన్ని నవ కేవిన్ ఇంటర్వ్యూలలో వారి తాజా చిత్రం 'ఇష్క్, ఇష్క్, ఇష్క్' నిరూపిస్తుంది.

రవి లాంటి బాలుడు సంగీతానికి నిధి అతడిని లందరూ ఫిదా అని పిలుస్తారు. పిమ్మట అతడు యువతి ఫిదాను ప్రేమిస్తుంది. కాని పిమ్మట డాడీ వారి వివాహానికి అంగీకారం చేయడు. పిమ్మట డాడీ పడుకు చెప్పలేకపోతుంది. ఫిదా ఆశాభంగం చెంది గిటార్, మెర్రీ లాన్డ్ ఛచ్చుకొని మంచంపట్టి పోతుంది. అక్కడ పూజ అనే అమ్మాయి తారసపడుతుంది....

ఈ చిత్రం కథను చేశారండి స్వయంగా ప్రసి, తాని చిత్రాన్ని డైరెక్టు చేశాడు. హీరో అయిన ఫిదా పాత్రను అయినే ధరించాడు. జరీనా వాహబ్, ఇనాక్షిమన్, కబీర్ బేడి ప్రభృతులు ముఖ్య పాత్రలను పోషించారు. ఎల్. డి. బర్మన్ సంగీతం, పోలీ మిస్త్రీ సినోగ్రఫీ చిత్రంలో బావున్నాయి. హిమాలయాలలోని చక్కటి ప్రకృతి దృశ్యాలను చూడవచ్చు. సంగం ఫిల్మ్‌డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని విడుదల చేశారు.

--వెంకట్రావ్

విజయవాడ వద్ద స్టుడియో : ప్రభుత్వ వైఖరిపై కృష్ణ విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 12 : విజయవాడ—గుంటూరుల మధ్య ఫీలిం స్టూడియో నిర్మాణానికి ప్రభుత్వంవారు వాగ్దానం చేసిన స్థలం, ఋణం మంజూరు చెయ్యగల పక్షంలో త్వరలోనే తాను స్టూడియో నిర్మాణానికి ఉపక్రమించగలనని నటుడు కృష్ణ ఇక్కడ ప్రకటించారు.

కృష్ణా కల్చరల్ అసోసియేషన్‌వారు మెడికల్ క్లబ్‌లో జరిపిన అభినందన సభలో ఆయన ప్రసంగిస్తూ అవార్డుల విషయంలోనేమి, వినోదపు పన్ను మినహాయింపు విషయంలోనేమి, ఇతర వ్యవహారాలలోనేమి మంత్రులు చెప్పేది అమలు కాకుండా కార్య నిర్వాహక శాఖలు అభ్యంతరాలు చెప్పడం జరుగుతూ ఉన్నదన్నారు.

డాక్టర్ సయ్యద్ అలీస్ అధ్యక్షతను జరిగిన ఈ సభలో జర్నలిస్టు శ్రీ బొమ్మకంటి సుబ్బారావు ప్రసంగిస్తూ విజయవాడ—గుంటూరు మధ్య తాను (కృష్ణ) ఫీలిం స్టూడియో నిర్మించదలిచితే హైదరాబాద్‌లోనే ఫీలిం స్టూడియో కట్టిలే (ప్రభుత్వం సహాయం చెయ్యదలచిందని నటుడు కృష్ణ మద్రాసులో చేసిన ప్రకటనపై ఇక్కడ వివరణ చెయ్యాలని కోరారు. ఫీలిం స్టూడియో నిర్మాణంలో హైదరాబాద్‌కు, ఇతర నగరాలకు విచక్షణ చూపబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీలపై శ్రీ కృష్ణ ప్రకటన ఆసహనాలకు దారి తీస్తున్నందున అన్ని విషయాలు వివరించాలని కోరారు.

ఈ ప్రాంతంలో నిరుద్యోగం తీవ్ర రూపం ధరించి ఉన్నందున ఇక్కడ స్టూడియో నిర్మాణానికి కృషి సాగించాలని కోరారు.

అందుమీదట శ్రీ కృష్ణ సమాధానమిస్తూ ప్రభుత్వం కలిపిస్తేనే ఈ ప్రాంతంలో స్టూడియో నిర్మించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు.

కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి శ్రీ కృష్ణను యువతరంలో ధృవతారగా పర్కొన్నారు. ప్రయోజనాత్మక చిత్రాలను నిర్మిస్తున్నందుకు కృష్ణ బృందాన్ని డాక్టర్ సయ్యద్ లతీఫ్ ప్రమృతులు వారు.

శ్రీ కె. శివరామకృష్ణయ్య, శ్రీ కృష్ణ సాహస దృక్పథాన్ని, దర్శకులుగా శ్రీమతి విజయనిర్మల భావుకతను కొనియాడారు.

శ్రీమతి విజయనిర్మల సమాధానమిస్తూ కళాభిమానుల ఆదరాభిమానాలతో తాము వుండుకు పోగలమన్నారు.

శ్రీ ఎ. గోపాలరావు వందనసమర్పణతో కార్యక్రమం సమాప్తమైంది.

పార్టీరహిత ప్రజాస్

ప్రాణాలు కాపాడే మందుల ఉత్పత్తికంపెనీ జాతీయీకరణ

న్యూఢిల్లీ, మే 12: ప్రాణాలను కాపాడే మందులను ఉత్పత్తి చేసే న్యూకాసిల్ కంపెనీని స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం నిశ్చయించుకొన్నదని పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు రాజ్యసభలో చెప్పారు.

రెండుమూడు రోజులలో ఇందుకు సంబంధించిన ఆదేశాలు తీసుకోవటమవుతుందనీ, ఇంతకు మించి ఇప్పుడేమీ చెప్పడంచటం మంచిది కాదనీ ఆయన అన్నారు.

వోల్టాస్ కంపెనీ గత మూడేండ్లలో కమీషన్ చెల్లింపు పద్దు కింద చూపిన ఖర్చు తాలూకు వివరాలను తెలుపవలసిందిగా ప్రభుత్వం కోరినట్లు కంపెనీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దేవత బారువా చెప్పారు.

బర్మాషెల్ ఆస్తిపాస్తులను స్వాధీనం చేసుకొనే విషయంలో సంప్రతింపులు తిరిగి ప్రారంభం కానున్నాయని శ్రీ మాలవీయ మరో ప్రశ్నకు జవాబు చెప్పారు. చమురు సంక్షోభం వల్ల కొరత జాస్యం జరిగిందన్నారు.

కల్తీ నేరానికి జరిమానాలు

కైరతాబాద్‌లో కల్తీపాలు అమ్మిన నేరానికి బి. సుబ్బరాములు అనే వ్యక్తికి సికింద్రాబాద్ 10వ మెట్రోపాలిటన్ మాజిస్ట్రేట్ రూ. 300 జరిమానా విధించారు. మరో ఇద్దరు పాల వ్యాపారులు ఏ. నరసింగరావు కృష్ణ అనేవారికి రూ. 200 ఎంతున జరిమానా విధించబడింది. నగర పాలక సంస్థ విభాగానికి చెందిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. రంగారావు ప్రాసిక్యూషన్ కేసులు దాఖలు చేశారు.

పోస్టల్ సిబ్బంది ధర్నా

పోస్టు మాస్టర్ జనరల్ కార్యాలయం ముందు దాదాపు 150 మంది ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంటల్ ఉద్యోగులు, కనీసవేతనం నెలకు రూ 150కి పెంపించాలని ధర్నా చేశారు.

ముషీరాబాద్ జనసంఘ్

ముషీరాబాద్ మండల జనసంఘ్ సభ్యులకు 12వ తేదీన, రాష్ట్ర జనసంఘం నాయకుడు శ్రీ ఏ. లక్ష్మీ నారాయణ ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర జనసంఘం కార్యదర్శి శ్రీ బంగారు లక్ష్మణ్ పతాకావిష్కరణ చేశారు. శ్రీ బి. ఎస్. నాగరాజయ్య అధ్యక్షత వహించారు. ముషీరాబాద్ ప్రాంతంలో 7 చోట్ల గోవధశాలలు నిర్వహింపబడుతున్నట్లు చర్చలలో పాల్గొన్న ఒక ప్రతినిధి తెలియ జేశారు. శ్రీ ఆర్. రామస్వామి, శ్రీ ఎం. మల్లేశం, శ్రీ సంజీవ్ ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు.

వారత్‌నుంచి చాటుగా రవాణా అయిన 250 లక్షల డాలర్ల హవీష్

వాషింగ్టన్, మే 11: బొంబాయినుంచి గత నెల మ్యాజెస్టిలో దిగుమతి అయిన జీడిగింజల మధ్య దాచి దిగుమతిచేసిన 25 మిలియన్ డాలర్ల హవీష్‌ను ఆదాయికాకస్టమ్స్ అధికారులు పట్టుకున్నట్లు ఆదేశం కస్టమ్స్ బ్యూరో నిన్న ప్రకటించింది.

కంకార్డ్ యాటరెస్ అనే నౌకనుంచి వీసిల్ 24 న దిగుమతి అయిన జీడిగింజల డబ్బాలు ఖరైనవి అయిదింటలో దీనిని దాచి ఉంచినట్లు, ఆ బ్యాచ్‌లో ప్రతినిధి తెలియజేశారు. దీని మొత్తం బరువు 250 కిలోగ్రాములు.

ఈ డబ్బాల మీద ఉన్న చిరునామా ఒక వ్యాపార సంస్థదికాక ఏదో ఒక భవంతిలోని భాగానిదై ఉండటం గమనించిన కస్టమ్స్ అధికారి అనుమానించి దీనిని పట్టుకొన్నారు.

విద్యాధికులకు ఉద్యోగ సౌకర్యం

హైదరాబాదు, మే 11: విద్యావంతులైన పట్టభద్రులకు ఉద్యోగాలు నిరుద్యోగసమస్యను పోగొట్టడానికి సత్వరకాలపరిష్కారం ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ జగన్మోహనరెడ్డి అన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డితో ఈ పథకాలమగురించి చర్చించినట్లు సంవత్సరాలు పబ్లిక్‌రంగాలలో ఉద్యోగులను నియమించడంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. బ్యాంకులు భారీగా నేమకాన్నప్పుడు పట్టభద్రులకు ప్రతిభ్యాన్నాలని ఆయన సూచించారు. పథకం అప్పుడే ఆచరణలో పెట్టినట్లు సత్ఫల ఫలితాలు ఇస్తున్నట్లు చెప్పారు.

కోర్టుల్లో కేసుల వాయిదా: రాజ్యసభలోసభ్యులఆందోళన

న్యూఢిల్లీ, మే 12: హైకోర్టులు, సుప్రీం కోర్టులో అనేక దావాలు వాయిదాపడి ఉన్నందుకు రాజ్యసభలో నేడు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దావాలను తొందరగా పరిష్కారం చేయడానికి సత్వర చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాల హైకోర్టులలో వేలాదిమంది న్యాయమూర్తులు నియమించాలని శ్రీ బగీరథ్ ప్రసాద్ సాహూ, డాక్టర్ ఎల్. కె. ఝా కవర్తి, శ్రీ ప్రకాశ్‌శాస్త్రి, శ్రీ రాజనారాయణ్ శ్రీ భూపేష్‌గుప్త కోరారు.

పశ్చిమ బెంగాల్ తదుపరి కోర్టులలో నక్సలైట్లపై కలు నేలాది కేసులు వాయిదాపడి ఉన్నాయని, తక్షణంగా ఈ కేసులన్నిటిని ఎన్నో సంవత్సరాలుగా జైలులో ఉంచారని శ్రీ గుప్తా చెప్పారు.

అలహాబాదు హైకోర్టులోని ప్రస్తుత ఖాళీని భర్తీ చేయకపోవడానికి కారణం ప్రధాన న్యాయమూర్తి సిఫార్సు చేసిన పేరు రాష్ట్ర ప్రభుత్వానికి అంగీకారంగా లేకపోవడమేనని శ్రీ రాజనారాయణ్, శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి ఆరోపించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కొంతమంది పేర్ల జాబితాను సిఫారు చేసినప్పుడు ఆ జాబితా కేంద్ర ప్రభుత్వానికి ఆమోదయోగ్యం కాలేదని ఆయన చెప్పారు.

హైకోర్టులు, సుప్రీంకోర్టులో అనేక కేసులు వాయిదాపడి ఉండడానికి అనేక కారణాలున్నాయని, రూపాయి విలువ తగ్గి అప్పుల విలువ పెరిగిపోవడంలో అప్పులకు సంబంధించిన దావాలు పెరిగిపోయాయని న్యాయశాఖ సహాయమంత్రి శ్రీమతి సరోజినీ మహిషి తెల్పారు. రాష్ట్ర రెజిస్ట్రేర్లు, పార్టీ వంటి చేసిన పద్దులకు సంబంధించిన దావాలు నూడా అనేకం ఉన్నాయని, హైకోర్టులలో కేసులు వాయిదాపడి ఉండటానికి కారణాలు ముద్దాయిలు ప్రయోజనాలు పరిశీలించడానికి ఏర్పాటు చేయబడిన సంఘం అనేక కారణాలను వివరించింది.

ఉన్నిదుస్తుల డయింగ్ ఫినిషింగ్ కర్మాగారం

ఏర్పాటుకు పంజాబ్ ప్రభుత్వ నిర్ణయం

లూధియానా, మే 11 : కోటిన్నర రూపాయల పెట్టుబడితో గ్రామాలలో తయారయిన దుస్తుల నాణ్యం పెంచే డయింగ్ ఫినిషింగ్ కర్మాగారం బాదానిని ఏర్పాటు చేయాలని పంజాబ్ ప్రభుత్వం నిశ్చయించింది. బక్వరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం నమూనారంగా ఇది ఏర్పాటవుతుంది.

హెచ్‌సియారీ ఎగుమతిదార్ల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. కె. సయ్యార్ ఇటీవల పత్రికలవారితో ఈ విషయం తెలియచేశారు.

ఎగుమతి సుంకం లేకుండా హెచ్‌సియారీ ఎగుమతి మండలం బాదానిని ఏర్పాటు చేయాలన అవసరాన్ని కేంద్రానికి నచ్చచెప్పవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఇందువల్ల ఈ ఎగుమతులు 50 కోట్ల నిలువకు పెరిగే అవకాశం ఏర్పడగలదన్నారు.

కేబినెట్ కమిటీ ఏర్పాటు

(1 వ పేజీ తరువాయి)

లైసెన్సింగ్ పద్ధతులు సాధ్యమైనంత సులువుగా వుండాలని అంగీకరిస్తాను. కంట్రోళ్ళు ఎటిన అనివార్యమైనా వివాదం వస్తుంది.

ప్రాధాన్యతలను నిర్ణయించడానికి, ఆయా పద్ధతులను సులభతరం చేయడానికి గత రెండేళ్లలో ఎంతో కృషి జరిగింది. లైసెన్సింగు పద్ధతులనుమరింతకాసులువు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఈ పద్ధతులను మరింత సులువు చేయడానికి ప్రభుత్వం తటపటాయించదు.

పరిశ్రమల వారు కూడా దుర్వినియోగాలు లేకుండా చూడాలి. అక్రమ పద్ధతులకు పూనుకోరాదు. చాలా బోగస్ పరిశ్రమలు వున్నాయని, కొరతగా వున్న సరుకుల వ్యాపారం చేయడమే వీటి లక్ష్యమని తెలిసి శ్రద్ధ తీసుకోవలసియున్నది. అక్రమపరిశ్రమల సంఘాలు ఏమి చేస్తున్నాయి? ప్రభుత్వం కనుగొనలేక పోయినా యీ సంఘాలైనా తమ శ్రేయస్సు కనుమైనా బోగస్ పరిశ్రమల అక్రమ పద్ధతులను బయటపెట్టి వుండవలసింది.

ద్రవ్యాధారాలను తెలివిగా వినియోగించుకోవాలి. దేనికెంత పెట్టుబడి పెడితే బాగుంటుందో ఆలోచించాలి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించాలి. ద్రవ్యాధారాలను, అంగబలాన్ని పొదుపుగా వినియోగించుకో వడంలో సామర్థ్యం చూపాలి. అసమర్థతకు, మందకొడితనానికి యిది సమయంకాదు. ఖర్చులు తగ్గించేందుకు, సరుకుల నాణ్యాన్ని పెంచేందుకు పరిశ్రమలు అవిరామంగా కష్టపడి పని చేయాలి.

వ్యక్తిగతంగా పెట్టుకున్న ఖర్చును వ్యాపార సంబంధమైన ఖర్చులుగా వ్యాపారులు చూపుతున్నారు. ఇది విచారకరమైన విషయం పెరుకటి తరం వ్యాపారులు పాటుపుస పాటిస్తూ నిరాడంబరంగా వుండేవారు. వారి సంప్రదాయాలను యీ తరం వ్యాపారులు అనుసరించడం మంచిది.

చమురు ధర పెరిగినందున సాలీనా ఒక బిలియన్ డాలర్ల అదనపు భారం పడుతుంది. గనుక సాలీనా ఎగుమతులను 10—12 శాతం పెంచవలసి వుంటుంది.

శ్రీ రాం సూచన

ఒక్కొక్క పరిశ్రమ తన ప్రాంతంలో ఒకటి లేక రెండు గ్రామాలను ఎంపిక చేసుకొని, వ్యవసాయోత్పత్తిని పెంచుకొనడంలో ఆ గ్రామాల చిన్నరైతులకుతోడ్పడాలని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం యీ సమావేశంలో హెచ్చరిస్తూ సూచించారు.

వ్యవసాయము, పరిశ్రమ ఒకదానిపై ఒకటి ఆధారపడి వున్నాయని, దేశం స్వయం సమృద్ధిని సాధించడంలో యీ రెండు కీలకమైన రంగాలు నిర్వహించగలవని ఆయన అన్నారు. వ్యవసాయానికి కావలసిన ముడిసరుకులను ఉత్పత్తి చేయడానికి పరిశ్రమలు శ్రద్ధ వహించాలన్నారు.

ఆహారం లేదా ఆహారధాన్యాలు వృథా గకుండా చూడటం అవసరం. దీన్ని సాధిస్తే ఆహారధాన్యాల విషయంలో మనం స్వయం సమృద్ధంగా వుంటాము అని ఆయన అన్నారు.

శ్రీ సోమయ్య విజ్ఞప్తి

పాడుపు మొత్తాలను సంపాదించడానికి గాను ప్రభుత్వ పద్దుల విధానాలలో మార్పులు చేయాలని, దేశంలో పరిశ్రమికి కార్మికులపైనను పునరుజ్జీవింపజేయడానికిగాను సూతన విధానాలను రూపొందించాలని ఆయన కోరారు.

గుజరాత్‌లో 40 స్థానాలకు జనసంఘం అభ్యర్థుల పోటీ

ఆంధ్రపత్రిక (సొంతవిధి)

హైదరాబాదు, మే 12: గుజరాత్ శాసన సభ ఎన్నికలో జనసంఘ్ 40 స్థానాలకు పోటీ చేస్తుందని, జనసంఘం నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజపాయి (ఎం. పి.) నిన్న ఇక్కడ తెలియచేశారు.

ముషీరాబాద్ మండలి కార్యకర్తల సభలో శ్రీ వాజపాయి (జనసంగ్‌నూ ఫెడరల్ పార్టీ ఏర్పాటుకు, అన్ని పక్షాలూ ఆలోచన చేయాలని, పార్టీమెంటు, ఎన్నికలలో అన్ని పక్షాల సమిష్టి గా పని చేస్తూనే తమ పార్టీ ఉనికి పరిరక్షించుకోవచ్చని అన్నారు. మానసికమైన అంగీకారం లేకుండా, పార్టీ విలీనం వల్ల ప్రయోజనం వుండదని ఆయన నివరించారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి పార్లమెంటు బర్కిటో మార్గం కాదని తమ 20 ఏండ్ల అనుభవం వల్ల తెలుస్తోందని శ్రీ వాజపాయి అన్నారు.

కాంగ్రెసు పార్టీ గుజరాత్ ఎన్నికలో ధనరాసులు, మంది మార్బలంతో నువ్వద్ద నువుతుందని ఆయన అన్నారు. జన సంఘం మాజీ పాలకుల పార్టీ అని పిలిచే హక్కు కాంగ్రెస్‌కు లేదని, జన సంఘంలో శ్రీమతి విజయ రాజాసింధియా మాత్రం వున్నారని, కాంగ్రెస్ తరపున కాశ్మీర్ మహారాజు కేంద్ర మంత్రివర్గంలో వున్నారని, ఇప్పుడు బరోడా మహారాజును గుజరాతీ రంగంలోకి తీసుకు వస్తున్నారని శ్రీ వాజపాయి వివరించారు.

సంపూర్ణ విప్లవమంటే రోడ్లపై పోరాటం కాదని, అది, అన్నిస్థాయిలోనూ జరగవలసి వుందని ఆయన స్పష్టంచేశారు.

జన సంఘం మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీలో సూత్రప్రాయంగా ఎట్టి రాజీ చేసుకోలేదని, పౌర హక్కులకోసం ఉభయ పార్టీలతో కలసి పని చేయడంలో తప్పేమీ లేదని ఆయన అన్నారు.

రాష్ట్ర జనసంఘం కార్యదర్శి శ్రీ బంగారు లక్ష్మణ్ కూడా ప్రసంగించారు. శ్రీ జయరామ్ శర్మ స్వాగతం చెప్పారు మండల కార్యదర్శి శ్రీ టి. మోహన్‌రెడ్డి సూత్రధారుడు. శ్రీ నరసింగరావు వందన సమర్పణ చేశారు.

అనంతపురం, మే 12: 1974—75 సంవత్సరానికి తాడిపత్రి పంచాయితీసమితిలోని 75 పంచాయితీల్లోను 47 పంచాయితీల్లో నూరు శాతం పన్నులు వసూలయ్యాయి. (స్వ వి.)

తప్పుడు తూకాలు: వర్తకులపై కేసులు

భద్రాచలం, మే 12: అనాసికలు కొలతల ఇన్‌స్పెక్టరు శ్రీ పి. ఏ. ఎస్. ఎస్. రాజు ఇక్కడి అయిదు షాపులను తనిఖీ చేసి నిర్దిష్టలపై కేసులు రిజిస్టరు చేశారు. ముద్రలు లేని తూనిక, కొలతల పరిమాణాలను ఉపయోగిస్తున్నందుకు మరో మగ్గురిపై కేసులు పెట్టారు. (ఎ. ఎస్. ఎస్.)

దేశోద్ధారక జన్మదినోత్సవం

కొడింగల్, మే 12: స్థానిక లలిత కళా సమితి ఆధ్వర్యంలో దేశోద్ధారక రాజినాథుని నాగేశ్వరరావు సంతులుగారి 108 వ జయంత్యుత్సవం జరిపారు. సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. ఎస్. గోపాలకృష్ణ సభకు అధ్యక్షత వహించారు. తెలుగుజాతి, సాహిత్యానికి సంతులుగారు చేసిన సేవ చిరస్మరణీయమని ఆయన జ్ఞాపకార్థం శాశ్వత స్మారకచిహ్నాన్ని నెలకొల్పడం సముచితమని శ్రీ గోపాలకృష్ణ ప్రసంగించారు. శ్రీ అనంతరెడి స్వాగతం చెప్పారు. శ్రీయుతులు ఎమ్. సూర్యనారాయణ, యాదగిరి సంతులుగారి దేశసేవగురించి ఉపన్యసించారు.

1973-74లో ఆదాయంపన్నుల ద్వారారు.1302కోట్లువసూలు

న్యూఢిల్లీ, మే 11: 1973—74 లో ఆదాయం, కంపెనీ పన్నుల ద్వారా మొత్తం రు. 1301.88 కోట్లు వసూలు చేయడం జరిగింది. దీనిని 34,60,843 మంది వ్యక్తులు, కంపెనీలు చేల్లించాయి. ఈ సంఖ్యలో 31,821 కంపెనీలు చేరి ఉన్నాయి. వీటి నుంచి రు. 643.49 కోట్లు ప్రభుత్వ ఖజానాకు జమ అయింది.

25 వేల రూపాయలకు మించిన ఆదాయాల వారు చెల్లించిన పన్నులు రు. 740.22 కోట్లుగా ఉంది. మొత్తం పన్నులలో ఇది సగంకన్నా అధికం. రు. 15 వేలు 25 వేల మధ్య ఆదాయాలవారు రు. 134.69 కోట్లు పన్నుల క్రింద చెల్లించారు.

రు. 25 వేలు మించిన ఆదాయాల వారి సంఖ్య 14 వేలు దాటినా వసూలైన పన్ను 1972—73 కన్నా రు. 69 కోట్లు పైగా తగ్గింది.

1974 మార్చి 31 నాటికి సంవత్సర పన్ను చెల్లించేవారి సంఖ్య 2,17,168 గ ఆదాయంపన్నుశాఖ రికార్డులు తెలియచేస్తోంది. బహుమతుల పన్ను చెల్లించారు: 74,293 మంది, ఎస్టేట్ సుంకం చెల్లించిన వారి సంఖ్య 24,770 గ నమోదైంది.

సంపదపన్ను, బహుమతి పన్ను, ఎస్టేట్ సుంకంలాంటి ప్రత్యక్ష పన్నుల ద్వారా మనూరైన మొత్తం రు. 1375 కోట్లు. గత సంవత్సరం ఈ పన్ను క్రింద రు. 1233 కోట్లు మాత్రమే వసూలైంది. కేంద్రం వసూలుచేసిన ప్రత్యక్ష సుంకాలలో రాష్ట్రాల వాటా రు. 8 6 కోట్లుగా అంచనాయేయబడైంది.

ఆదాయం పన్ను క్రింద వసూలైన మొత్తం రు. 762 కోట్లు లక్ష్యంగానే వసూలైంది. ఇది మొత్తం పన్నులో సగం కన్నా ఎక్కువ. మిగతాది అంచనాలు పూర్తయిన నిమ్మట వసూలైంది.

పర్వతారోహణ పరీక్షలో ఇద్దరు ఆఫీసర్ల మరణం

లండన్, మే 12: పర్వతారోహణ శిక్షణ సందర్భంగా ఇద్దరు బ్రిటిషు ఆఫీసర్లు కొండలమీదనుంచి దొర్లిపడి మరణించారు. ఇద్దరిలో ఒకరు మేజరు, మరొకరు కెప్టెన్. ఇద్దరూ యువకులే. కొద్ది రోజుల్లో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించే 24 మంది బృందంలో వీరు వున్నారు వస్త్రధారణకి సంబంధించిన, పూపిరి పీల్చడానికి సంబంధించిన పరికరాలను రీక్షిస్తుండగా ఈ దుర్మరణం సంభవించినట్టు రక్షణ మంత్రిత్వశాఖ తెలియచేస్తున్నది. (పి. టి. ఐ.)

కాంగ్రెస్ ఎం.పి.లు పార్టీకి చెల్లించ వలసిన బకాయిలు

న్యూఢిల్లీ, మే 12 : 1974 అక్టోబరు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి సభ్యులు చెల్లించవలసిన్నట్టి నిధుల బకాయి 92859 రూపాయలని అఖిలభారత నివేదికలో వెల్లడి అయింది.

1973 వరకూ ఈ బకాయిల మొత్తం రు. 14686 మాత్రమే. 1974 బకాయిలు 78173 రూపాయలు. మొత్త బకాయిలు రు. 35673. మాజీ ఎం. పీ.ల నుండి కాంగ్రెస్ పార్టీకి రావలసిన బకాయిలు, మొత్తం రు. 37873 సి రద్దు వ్రాయటం జరిగింది.

బకాయిల మొత్తం దాదాపు లక్ష వరకూ చేరుకుపోయినా 1974 కు సంబంధించిన ఆదాయవ్యయాల లెక్కలకు సంబంధించి రు. 33680 మాత్రమే తేలింది. ఈ సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లో రు.28000 లోటు రాగలదని అంచనా వేయబడింది.

విరాళం రెటు వంద రూపాయలు పెంచబడినందు వల్ల, సభ్యుల నుండి ప్రత్యేక విరాళం సేకరించబడినందు వల్ల ఈ సంవత్సరం పార్లమెంటరీ పార్టీ లెక్కలు మిగులు చూపించాయి. ప్రస్తుత నిబంధనలను అనుసరించి కాబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు, ఆర్థిక సంహాల సభ్యులు నాలుగు వందల రూపాయల చొప్పున, మిగిలిన సభ్యులు రు. 300 రూపాయల చొప్పున విరాళం చెల్లించవలసి వుంది.

మంత్రుల పర్యటనలు

గ్రామీణ అభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకట రామిరెడ్డి మే 13వ తారీఖులో వారాయణకేడ్ వెళ్లారు. అక్కడ పశు శీతల కేంద్రానికి శంఖుస్థాపన చేసి అదేరోజున హైదరాబాదుకు తిరిగి వస్తారు.

* * *

పన్ను, అబ్కారీశాఖ మంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రహీం అలీ అన్సారీ మే 12వ గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో వాల్తేరు వెళ్లారు. అక్కడ ఇందిరాగాంధి జంతు ప్రదర్శనశాల సంరక్షణకి అధ్యక్షత వహించి హావుడా వెళ్లారు. మే 14వ దార్జిలింగ్ బయలుదేరుతారు. మే 21వ తారీఖు కలకత్తా వస్తారు. 23 రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ చేరుకుంటారు. 24వ ఢిల్లీలో వుంటారు. 25వ జి. టి.లో హైదరాబాదుకు ప్రయాణమవుతారు.

భూకంపం

సిమ్లా, మే 12: గత సాయంత్రం ఇక్కడ భూమి తీవ్రంగా కంపించి ప్రజలను భయభ్రాంతులను చేసింది. ప్రాణాపాయం లేదు. ప్రజలు ఇళ్లు విడిచిపెట్టి పరుగు పెట్టారు. జనవరి 19 న ఒక దారుణమైన భూకంపం ఈ ప్రాంతంలో సంభవించింది. దాని తరువాత భూమి కంపించడం ఇదే మొదటి. సుమ్‌డో ప్రాంతంలో రాళ్ళ వర్షం కురిసింది. టాబో పరిసరాలలోకూడా రాళ్ళు దొర్లాయని వార్తలవల్ల తెలుస్తున్నది. ఏవిధ గాయపడినట్టు లేదు. (పి. టి. ఐ.)

మధిరలో పన్నువసూళ్లు

ఖమ్మం, మే 12: మధిర నియోజకవర్గంలో ఖమ్మం, సీలేరులు, సంబుపట్టి, గోపవరం, రేపవరం, ముసలిమడుగు, పెనుకనిగి, నిలిపురం గ్రామాలనుంచి నూటికి నూరు శాతం పన్ను వసూళ్లయినాయి. నిన్నటిరాత్రి శ్రీ ఎస్. మల్లిఖార్జునరావు ఈ వసూళ్ళకు ఎక్కువగా కృషి చేశారని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ మతి సదిలక్ష్మి పేర్కొంటూ తెలియ పరిచారు.

ఎగుమతి ప్రాధాన్యంగల పరిశ్రమల స్థాపన: విదేశీ భారతీయులకు ప్రోత్సాహం

బొంబాయి, మే 12: దేశంలో ఎగుమతులను ప్రోత్సహించే పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే విదేశాలలో ఉండే భారతీయులకు సకల సౌకర్యాలు సమకూర్చుగలమని కేంద్ర పారిశ్రామిక మంత్రి శ్రీ టి. ఎ. పై హామీ ఇచ్చారు.

ఆఫ్రికాలో నివసిస్తున్న భారతీయులు పెట్రోలు చేసుకున్న జంబోక్కబ్బు ఆధ్వర్యాన ఏర్పాటైన ప్రథమ ఆఫ్రికా భారతీయుల సదస్సును నిన్న ఇక్కడ ప్రారంభిస్తూ మంత్రి ఈ హామీ ఇచ్చారు.

నేటి అవసరాల దృష్ట్యాగాక కనీసం అయిదేళ్ల తర్వాత ప్రపంచ అవసరాలను సరిచేసి, ఈ దేశంలో కార్మిక నేతలాలు తక్కువగా ఉన్నదానిని బట్టి ఏ రంగం పరిశ్రమలు ప్రారంభిస్తే దేశానికి లాభం చేకూరగలదో ఆలోచించవలసిందని ఈ క్కబ్బున శ్రీ పై కోరారు. ఇక్కడ గల సుశిక్షితమయిన కార్మిక శక్తిని కూడా పరిగణనలోకి తీసుకోవలసిందని, సూచించారు. ఒక నిర్ణయం తీసుకున్న అనంతరం హామీలు నుండుకు సాగడం బాగుంటుందని అన్నారు.

తూర్పు ఆఫ్రికా మిత్రులు కొందరు ఏడేండ్ల క్రితం ఈ జంబోక్కబ్బు నెలకొల్పారు. అప్పుడప్పుడు ఈ దేశాలలోని భారతీయ మిత్రులు ఒకచోట కలిసి సాంఘిక, సాంస్కృతిక విషయాలు చర్చించేందుకు ప్రధానంగా ఇది ఉద్దేశించబడింది. తూర్పు ఆఫ్రికానుంచి ఈ దేశానికి రాదలచిన వారి సంఖ్య పెరిగినకొద్దీ దీని లక్ష్యాల ప్రాతిపదిక విశాలమైంది.

బాలయోగీశ్వర్ దంపతుల అరెస్టు తప్పినవైనం

జైపూర్, మే 12 : బాలయోగీశ్వర్ దంపతులు, మరో ముగ్గురు ఒక్కొక్కరు రు. 10 వేలకు హామీ పత్రం, కోర్టుకు తెలపకుండా భారతదేశం విడిచి వెళ్లమని న్యాయాధికారి ఆదేశం ఇవ్వడం ద్వారా అరెస్టు కాకుండా తప్పించుకున్నారు.

వీరు ఈ హామీలను పోలీసుల ద్వారా కోర్టుకు అందజేశారు.

దివ్యజ్యోతి సమాజం సభ్యుడు శ్రీ పూల్ సింగ్ మేజిస్ట్రేటు కోర్టులో దాఖలు చేసిన పిర్యాదు పత్రంపై కోర్టువారు బాలయోగీశ్వర్, తదితరుల అరెస్టుకు ఉత్తరువులు జారీ అయినాయి. పైన చెప్పిన విధంగా హామీలు ఇచ్చే పక్షంలో జామీను మీద వారిని విడుదల చేసేందుకు ఆ ఉత్తరువులో వీలు కల్పించబడింది.

దివ్యజ్యోతి సమాజం ప్రస్తుత ఛత్రపతి బాలభగవన్‌ను ప్రజల దృష్టిలోను, వారి అనుయాయుల దృష్టిలోను అప్రతిష్ఠ పాలు చేసే ఉద్దేశ్యంతో వారిని విపరీతంగా ఫోటోలు బాలయోగీశ్వర్ బృందం కూడా బలుక్కుని వంచివేయుతున్నారని, ఆ ఫిర్యాదు పత్రంలో పేర్కొనబడింది. ఢిల్లీ హైకోర్టు వారిని ఈ పని చేయకుండా ఆటంకపరచినా లెక్కచెయ్యకుండా ఇలా చేయడం జరుగుతుందని కూడా అందులో తెలియజేయడం జరిగింది.

జూన్ 16వ ఈ కేసు కోర్టులో విచారణకు రాబోతున్నది.

మహిళా సంక్షేమ సహకార సంఘం

కర్నూలు, మే 12: ఆదోనిలో చిన్న వ్యాపారు. రుణ సేవాసంస్థ తరపున ఒక మహిళా సంక్షేమ సహకార సంఘాన్ని ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా ఆదోనిలో మహిళలక. ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెట్టినందుకు మంత్రి శ్రీ ముసిస్వామి హర్షం వెలిబుచ్చారు.

పేదలు, హరిజనులు అయిన 14 మంది మహిళలకు జీవనోపాధికోసం వ్యాపారం ఆరంభించడానికి చిన్న మొత్తంలో అప్పులు మంజూరు చేశారు. శ్రీ సత్యనారాయణ ప్రభుత్వులు మంత్రి శ్రీ ముసిస్వామి సేవా తత్పరతను కొనియాడారు. (స్వ. వి.)

చెరువులో చేపలకు విష ప్రయోగం

నిడుదవోలు, మే 12: దొప్పంపూడి చెరువులో విషం కలిపిన కారణంగా చేపలన్నీ చచ్చిపోయాయి. చెరువులోనం చెరువులో నేలంలో పాడిన గ్రామస్థులు అరవేదిని పలిసులకు రిపోర్టు చేశాడు.

ఈ సందర్భంగా ముగురు వ్యక్తులను అనుమానిస్తున్నారు. ఇంతవరకు ఎవరిని అరెస్టు చెయ్యలేదు. (పి. టి. ఆయ్.)

దేశ సేవకు స్వా. యోధులు పునరంకితం కావాలి: హాయ్‌గ్రీవాచారి విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, మే 12 స్వాతంత్ర్య యోధులు దేశసేవకు పునరంకితం కావాలని స్వాతంత్ర్య యోధులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు గురువారంనాడు ప్రారంభోత్సవం చేస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ హాయ్‌గ్రీవాచారి విజ్ఞప్తి చేశారు.

దేశం మొత్తం మీద సంఘటనలు తీసుకునే స్వాతంత్ర్యయోధులు లక్షమంది దాకా ఉన్నారు. ప్రజోద్ధరణకు వీరంతా సమంగింపు పనిచేసేందుకు ముందుకు వస్తే ఎంతో నిర్మాణాత్మక కృషి జరుగుతుందని ఆయన అన్నారు

సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ ఉపమంత్రి, జిల్లాలోని ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు అయిన శ్రీ పి. హనుమంతరావు మాట్లాడుతూ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

రిసెప్షన్ కమిటీ కార్యదర్శి శ్రీ జి. గోపాలరావు వినేకిక పదివారు. శ్రీ హెచ్. సి. పాడా తె. స్వా. యోధుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బాటల లక్ష్మీనారాయణ ప్రసంగించారు.

శ్రీ ఎస్. చెన్నప్ప స్వాగతం చెప్పారు. శ్రీ అడిసప్ప నందని సమర్పణ చేశారు.

మధిరలో పన్నువసూళ్లు

ఖమ్మం, మే 12: మధిర నియోజకవర్గంలో ఖమ్మం, సీలేరులు, సంబుపట్టి, గోపవరం, రేపవరం, ముసలిమడుగు, పెనుకనిగి, నిలిపురం గ్రామాలనుంచి నూటికి నూరు శాతం పన్ను వసూళ్లయినాయి. నిన్నటిరాత్రి శ్రీ ఎస్. మల్లిఖార్జునరావు ఈ వసూళ్ళకు ఎక్కువగా కృషి చేశారని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ మతి సదిలక్ష్మి పేర్కొంటూ తెలియ పరిచారు. (ఎ. ఎస్. ఎస్.)

ఆంధ్రప్రదేశ్‌లో మొక్కలరక్షణసామగ్రికి జిల్లా డిస్ట్రిబ్యూటర్లు కావలెను

ధాన్యం నూర్చిడ యంత్రము, ఆవుల నూర్చిడి యంత్రము, నాటు నరికే యంత్రము, వంగను నరిగే యంత్రము, జిర్రీ కేన్‌లు, పోలిడిన్ పైపులు, గడులు పట్టిబరుచు యంత్రాలు (రూల్: కూలర్స్) కలవు. అభిలాష గల పార్టీలు తమ తమ కంపెనీల వివరాలతో ఈ క్రింది వారిని సంప్రదించ గోరడమైనది :

వెంకటేష్ పడ్డిల్‌వార్ కార్పొరేషన్
"వండర్‌లోక్ కాంప్లెక్స్"
111, సరోజినీదేవి రోడ్, సికిందరాబాద్-500003.

Bavani

వేసవి తీవ్రత కారణంగా నేటినుండి రోజూ 2 ఆటలు
సా. 6-15 రా. 9-15 గంటలకు
ప్రతి శని, ఆదివారములలో మ. 3-15, గంటలకు మ్యాట్నీ వుండును.
జెమిని సర్కస్
(ఫోన్: 72592)
విజయవాడ పి. డబ్ల్యు డి. గౌండ్స్‌లో

కావలెను

1975 మే నెల మొదలుకొని ఆగస

మీరు నమ్మకమైన విక్రేత నుంచి మీ వాచ్ కొంటే మీకు శ్రేయస్కరం అనిపిస్తుందికదూ!

టైమ్‌స్టార్ విక్రేతనుంచే

OBM/1711 Tel

TIMESTAR టైమ్‌స్టార్

ఇండో-ఫ్రెంచ్ టైమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

12 ఆర్కోట్ రోడ్, ఎస్. ఎ. లోకో, సికింద్రాబాద్ (ఎపి), హైదరాబాద్-500 003 భారతదేశపు వాచ్‌లు

భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

ఐదవ డ్రా ఫలితాలు

10—5—1975 తేది సాయంత్రం 6 గంటలకు గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో డ్రా తీయబడినది.

సీరీస్ : E

ఒక మొదటి బహుమతి
రు. 1,00,000.
నెం 612679

కన్సోలేషన్ బహుమతులు (2)
ఒక్కొక్కటి రు. 2500
612678 612680

ఒక రెండవ బహుమతి
రు. 20,000
నెం. 764815

కన్సోలేషన్ బహుమతులు (2)
ఒక్కొక్కటి రు. 1000.
764814 764816

ఒక మూడవ బహుమతి
రు. 5,000
నెం. 807049

కన్సోలేషన్ బహుమతులు (2)
ఒక్కొక్కటి రు. 200
807048 807050

వార్డవ బహుమతులు పది
ఒక్కొక్కటి రు. 500

ఈ క్రింది అంకెలు సంఖ్యలతో అంతమయ్యే అన్ని నెంబర్లకు
16622

ఐదవ బహుమతులు 100
ఒక్కొక్కటి రు. 100

ఈ క్రింది వాలుగు సంఖ్యలతో అంతమయ్యే అన్ని నెంబర్లకు
3212

ఆరవ బహుమతులు 4,000
ఒక్కొక్కటి రు. 50

ఈ క్రింది మూడు సంఖ్యలతో అంతమయ్యే అన్ని నెంబర్లకు
117 218 066 483

సీరీస్ : F

ఒక మొదటి బహుమతి
రు. 1,00,000
నెం 996608

కన్సోలేషన్ బహుమతులు (2)
ఒక్కొక్కటి రు. 2,500
996607 996609

ఒక రెండవ బహుమతి
రు. 20,000
నెం. 768411

కన్సోలేషన్ బహుమతులు (2)
ఒక్కొక్కటి రు. 1000
768410 768412

ఒక మూడవ బహుమతి
రు. 5,000
నెం. 419081

కన్సోలేషన్ బహుమతులు (2)
ఒక్కొక్కటి రు. 200
419080 419082

వార్డవ బహుమతులు
ఒక్కొక్కటి రు. 500

ఈ క్రింది ఐదు అంకెలతో అంతమయ్యే అన్ని నెంబర్లకు
34114

ఐదవ బహుమతులు 100
ఒక్కొక్కటి రు. 100

ఈ క్రింది సంఖ్యలతో అంతమయ్యే అన్ని నెంబర్లకు
5319

ఆరవ బహుమతులు 4000
ఒక్కొక్కటి రు. 50

ఈ క్రింది మూడు సంఖ్యలతో అంతమయ్యే అన్ని నెంబర్లకు.
123 315 219 739

రు. 100ల తక్కువ బహుమతులుగనగా ఐదవ, ఆరవ బహుమతులను, గెలుపొందిన టిక్కెట్లు వెనుక వైపు స్టాంపు అంటించి, సంతకం చేసి, ఆంధ్రప్రదేశ్‌లోని ఏ పబ్లిక్ ట్రెజరీలోగాని లేక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, సిండికేట్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్ బ్రాంచీలలో దేనిలో నైనా దాఖలు చేసి, బహుమతి విలువను పొందవచ్చును. రు. 1000 అంతకు మించి గెలుపొందిన బహుమతులను డైరెక్టరు ఆఫ్ స్టేట్ లాటరీ వారి నుండి పరావరిగాని లేక నిర్ణీత ఫారంలో బ్యాంకు ద్వారాగాని పొందవచ్చును.

బహుమతులను సాధారణంగా 31—7—75 తేదీలోగా తీసుకొనవలెను. ఆంతేకాక తరువాత తరఖాస్తులను డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీ వారికి పంపకూడవలెను. ఆలస్యానికి సహేతుకమైన కారణాలు సంతృప్తికరముగా ఉంటే డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీవారు బహుమతి చెల్లించుటకు అధికారము కలిగి ఉందురు. 31—8—1975 తేదీకి తర్వాత ఎట్టి క్లెయిములు అంగీకరింపబడవు. ఖ్యాతమైన ఫలితములు ప్రకటించుటలో నిష్పక్షపాతజాగ్రత్తలు తీసుకొనబడినవి. కాని పొరపాటులో ఎలాంటి తప్పులు వచ్చినను డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీవారు బాధ్యులు కారు. ఫలితములు ఆంధ్రప్రదేశ్ గెజట్ నందు ప్రకటింపబడును. వాటిని మాత్రమే ప్రామాణికంగా తీసుకొనవలెను.

జారీ చేసినవారు :

డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
5-8-55, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001

ఆరవ డ్రా తేది: 13 జూన్, 1975

రు. 6.94,000 లు 8238 బహుమతులలో.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones 36992, 35867.

పాల ప్రాజెక్టు సిబ్బంది నిరాహార దీక్ష కొనసాగింపు

(విజయవాడ, మే 11 : ఇక్కడ పాల పరిశ్రమను కార్పొరేషన్ సిబ్బంది మే 1 నుంచి రిలే నిరాహారదీక్ష సాగిస్తున్నారు. కార్పొరేషన్ యాజమాన్యంవారు, కనీస వేతనాలకు ఇంత సమానమయినాలు ఒప్పు కోనందుకు నిరసనగా ఈ నిరాహారదీక్ష సాగుతున్నది.

సిబ్బంది కార్మిక యూనియన్ (ఆంధ్ర ప్రాంతం) ఎఫ్ఎన్ కార్యదర్శి శ్రీ పంచ్ శేఖర్ అనాడు ఒక పత్రికా ప్రకటన చేస్తూ, సిబ్బందికోర్కెలపట్ల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని గర్హించారు. సిబ్బంది కోర్కెలు ఆమోదించబడేవరకూ నిరాహారదీక్ష సాగుతోందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రెండు సంవత్సరాలు సర్వీసు ఉన్నవారికి కనీస వేతనాలు మంజూరు చేయాలనీ, అన్ని తరగతుల సిబ్బంది జేసీక్ వేతనాన్ని పొందాలని, బోనస్ ఇవ్వాలని సిబ్బంది కోర్కెలు.

విజయనిర్మల, కృష్ణలకు గుంటూరులో సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 11 : ఫ్యాన్సీ లాటరీ "డ్రా" ఏందర్భంగా ఇక్కడకు వచ్చిన నటులు కృష్ణ, నటి, దర్శకురాలు శ్రీమతి విజయనిర్మలను గుంటూరు లయన్స్ క్లబ్‌వారు, గుంటూరు ఫిలిం అర్స్ అసోసియేషన్‌వారు సంయుక్తంగా కృష్ణ స్కూల్‌లో సన్మానం ఇరిపారు. పై రెండు సంఘాల అధ్యక్షులు శ్రీ మద్ది సుబ్బారావు అధ్యక్షత వహించారు. లయన్సు ఆఫ్ గుంటూరు, చలన చిత్ర కళ అభ్యున్నతికి కృష్ణ దంపతులు పూర్తి చేయూత నివ్వాలని ఆయన కోరారు. శ్రీమతి రామకుమారి సుబ్బారావు శ్రీమతి విజయనిర్మల చలనచిత్రరంగ జీవితాన్ని వివరించి నిర్మలంగా విజయం చేబట్టడం విజయనిర్మల విశిష్టత అన్నారు.

రాష్ట్ర లాటరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. వెంకటశివయ్య, కృష్ణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురి అభినందనల నిమ్మట శ్రీ కృష్ణ, శ్రీమతి విజయనిర్మల సమయోచితంగా సమాధానమిచ్చారు. శ్రీ ఆర్. ఎస్. సుబ్బారావు వందన సమర్పణతో కార్యక్రమం సమాప్తమైంది.

హైదరాబాదు వెండిమార్కెట్

హైదరాబాదు, మే 12 :

1 కిలోగ్రాం	1125—00
10 గ్రాములు	11—50

డి. ఎ. పై పరిమితి సమస్య: సుప్రీంకోర్టు కొత్త నిర్ణయం

(న్యూఢిల్లీ, మే 12: పారిశ్రామిక సంస్థలు తమ కార్మికులకు చెల్లించే కరవు భత్యంపై విధించ పరిమితి నిధించడానికి "క్లిరవ్వైన" నిబంధన నిర్దేశించడం సాధ్యం కాదని సుప్రీం కోర్టు తీర్పు యిచ్చింది.

అయితే ఒక పారిశ్రామిక సంస్థలో కరవుభత్యంపై పరిమితి విధించాలా లేదా అన్న విషయం నిర్ణయించడానికి పారిశ్రామిక ట్రిబ్యునల్స్, కోర్టులు విధిగా పరిగణలోకి తీసుకోవలసిన 14 సూత్రాలను ఈ తీర్పు నిచ్చిన ముగ్గురు న్యాయమూర్తుల గల ధర్మాసనం నిర్దేశించింది.

కరవుభత్యంను 325 రూపాయలకు పరిమితం చేస్తూ 1966 లో విధించిన పరిమితిని తొలగిస్తూ, బొంబాయి పారిశ్రామిక ట్రిబ్యునల్ యిచ్చిన అవార్డుపై బొంబాయికి చెందిన కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ సంస్థ చేసుకున్న అప్పీళ్లను కోర్టు పాక్షికంగా సమర్థించింది. లాభాలపై పరిమితి ఉంటే తప్ప కరవుభత్యంపై వుండడానికి వీలులేదని కార్మికులు చేసిన వాదాన్ని కోర్టు తిరస్కరించింది.

కరవుభత్యంపై పరిమితి వుండాలా లేదా అన్నది ఆయా సందర్భాలకు సంబంధించిన వాస్తవాలు, పరిస్థితి, ఆధారంగా నిర్ణయించు కోవాలని కోర్టు స్పష్టం చేసింది.

సుప్రీం కోర్టు నిర్దేశించిన సూత్రాలలో కొన్ని యివి:

(1) ఆ యా కంపెనీల్లో వున్న వేతనాల స్కేలుకు సంబంధించిన పరిస్థితులు,

(2) పరిశ్రమలోను, ఆ ప్రాంతంలోను పనిచేస్తున్నవారు వేతనాలస్థాయికి సంబంధించిన పరిస్థితులు.

(3) కంపెనీలో పనిచేసే వ్యక్తిపొందే అన్ని సదుపాయాలు, ప్రయోజనాలతో కలిపి మొత్తం వేతనం, సమాజంలో ఆ ఉద్యోగి హోదా, ఆ వ్యక్తి భద్రత, పనిలో సమర్థత, పారిశ్రామిక శాంతికి అనుగుణంగా ఆ వ్యక్తి మనుగడకు కావలసిన ఆర్థిక అవసరాలను తీర్చడానికి దానికి గలశక్తి.

(4) అదే పరిశ్రమలోను, ప్రాంతంలోను గల, పోల్చదగిన యితర కంపెనీలతో కలిపి చూసినప్పుడు ఈ కంపెనీ పరిస్థితి.

(5) అదనపుభారం మోయడానికి కంపెనీకి గల శక్తి.

(6) జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనం, మొదలైనవి ఈ అంశాల్లో వున్నాయి.

తాను నిర్దేశించిన 14 సూత్రాలను దృష్టిలో పెట్టుకుని, ఏ మొత్తం వద్ద పరిమితి విధించాలో నిర్ణయించడానికి ట్రిబ్యునల్‌కు ఈ కేసును సుప్రీంకోర్టు తిరిగి పంపింది.

అంటే అందరికన్నా తక్కువ జీతం పొందుతున్న వారు, లేదా కనీస మజూరీకు అవసరమైనదాని కన్నా కొద్దిగా పైస్థాయిలో వున్నవారు జీవనవ్యయం పెరుగుదలకు ప్రతిగా దానికి సూరుపాళ్లు లేదా కనీసం 95పాళ్ల భత్యం పొందడానికి అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అందువల్ల వంద రూపాయలు అంతకు లోపు జీతం పొందేవారి విషయంలో యిచ్చే కరవు భత్యం రేటు నూటికి మారుపాళ్లు కన్నా ఎక్కువని యాజమాన్యం బుజువుపరిస్తే తప్ప, వారి కరవు భత్యంపై పరిమితి వుండరాదని కోర్టు పేర్కొన్నది.

వంద రూపాయలకన్నా హెచ్చు అంచెలోని ఉద్యోగుల విషయంలో కరవు భత్యంపై పరిమితి విధించాలా అన్నది ఈ సూత్రాలను దృష్టిలో పెట్టుకుని ట్రిబ్యునల్ నిర్ణయించవలసివున్నదని సుప్రీంకోర్టు వెలిబుచ్చింది.

విశాఖనౌకాశ్రయంలో ఫోర్క్‌లిఫ్ట్‌ల వాడకం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖపట్నం, మే 12: విశాఖపట్నంలో దుక్కి ఇసుం నౌకలలోకి ఎత్తడానికి ప్రత్యామంగా "ఫోర్క్ లిఫ్ట్‌ల" వాడకం మొదలు పెట్టారు. ఇవి బేటరీ శక్తితో నడపబడుతున్నాయి. ఇదివరకు కార్మిక శక్తి ద్వారా ఒక షిఫ్ట్‌లో 138 టన్నుల దుక్కి ఇసుం నౌకలకి ఎత్తేవారు. కాని బేటరీల శక్తితో నడిపే ఈ ఫోర్క్ లిఫ్ట్‌ల ద్వారా ఒకే షిఫ్ట్‌లో 228 టన్నులు ఎత్తారు. మొన్న విశాఖపట్నంలో పత్రికా విలేఖరులని నౌకాశ్రయానికి తీసుకువెళ్లి, ఈ కొత్త యంత్రాలు పని చేస్తున్న తీరును వారికి చూపించారు. ఈ దుక్కిఇసుం ఢిల్లీలు నుంచి విశాఖ వచ్చి ఇక్కడి నుంచి ఇరాన్ ఎగుమతి అవుతున్నట్టు నౌకాశ్రయం నమాచారాధికారి శ్రీ ఐ.పాండురంగారావు తెలియజేశారు.

ప్రకృతి చికిత్సాలయం వార్షికోత్సవం

విశాఖపట్నం బీచ్ రోడ్డులో వున్న ప్రకృతి చికిత్సా కేంద్రం వారలు వార్షికోత్సవం శ్రీ కందాళ శ్రీనివాసరావు అధ్యక్షతన ఇటీవల జరిగింది. ఆంధ్రా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ ఎం. ఆర్. అప్పారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రకృతి చికిత్సాలయం ప్రధాన వైద్యులు డా. ఎస్. లక్ష్మీనారాయణ స్వాగత వచనాలు పలికారు. సభాధ్యక్షులు కేంద్రం ట్రస్టీ అయిన శ్రీ కందాళ శ్రీనివాసరావు ప్రసంగిస్తూ, కోస్తా ఆంధ్ర జిల్లాలకి ఇది ఏకైక ప్రకృతి చికిత్సా కేంద్రం అని, అనేక పారుగు రాష్ట్రాలనుంచి, అమెరికా, జర్మనీ వంటి విదేశాలనుంచి కూడా చికిత్స కొరకు ఇక్కడికి వస్తున్నారని అన్నారు. ప్రస్తుతం అద్దె ఇంట్లో వుంటూ, నెలకి రు. 400 అద్దె చెల్లిస్తున్నామని, ఈ భవనం కొనడానికి ప్రభుత్వ సహాయాన్ని అర్థిస్తున్నామని అన్నారు.

విశాఖపట్టణ స్థాయి పెంచే సమస్య

విశాఖపట్నాన్ని "బి—2" స్థాయికి పెంచేందుకు సంబంధించిన అన్ని వివరాలూ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, దాని విషయమై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోబడుతుందని కేంద్ర అర్థిక శాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం శ్రీ లెన్నేటి విశ్వనాథానికి ఒక లేఖ వ్రాస్తూ తెలియజేశారు. విశాఖపట్టణ స్థాయిని పెంచేందుకు అన్ని అర్హతలూ ఉన్నా ప్రభుత్వం ఇంతవరకు ఏ చర్య తీసుకోనందుకు శ్రీ లెన్నేటి తన లేఖలో అసంతృప్తి తెలియజేశారు.

మార్కాపురంలో

మార్కాపురం, మే 11: దేశోద్ధారక విశ్వదాత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారి జయంత్యుత్సవాల సందర్భమున హరిశాయి సువర్ణలతా స్మారక వైద్య శాలావరణమున డా. ఎస్. వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ బి. వి. రమణయ్య, డా. ఎస్. వెంకటేశ్వర్లు, శ్రీ గాజులపల్లి సత్యనారాయణరావు, శ్రీ తన్నీరు వెంకట సుబ్బయ్య (జిల్లా కాంగ్రెస్ సభ్యులు) ప్రభృతులు దేశోద్ధారకుని సేవలను వివరించి పంతులుగారు త్యాగి, తపస్వి, కీలా పోషిమలు, ఆధ్యాత్మికవేత్త, దానశూరుడు అని, ఆంధ్ర పత్రిక ద్వారా నిశ్శేషమైన సారస్వత సేవచేశారని రాజకీయవేత్తగా దేశ స్వాతంత్ర్య సమరపోర్వజనతో ప్రశంసనీయ కృషిని చేశారని, శ్రీశైలాది క్షేత్రాల జీర్ణోద్ధారణకు 50 సంవత్సరముల క్రిందటనాంది చేశారని పేర్కొన్నారు. ఆయన యిచ్చిన సేవలను ప్రజలు మరచుటకు వీలు లేదని తెలిపి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శ్రీ పంతులుగారి కాంస్య విగ్రహమును ప్రతిష్ఠించ చేస్తారనటం అభినందనీయమని తెలిపారు. శ్రీ బి. వి. రమణయ్య అభినందనలతో సభ ముగిసింది. (స్వ.)

తణుకులో

దేశోద్ధారక, విశ్వదాత కళా ప్రపూర్ణ శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి జయంతి ఉత్సవం ఇక్కడి జిల్లా పరిషత్ హైస్కూలులో జరిగినది. సభకు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ చామర్తి సీతారామయ్యపంతులు అధ్యక్షత వహించారు.

ప్రముఖ దేశభక్తులు బహు గ్రంథ రచయిత తాడిపత్రి ప్రముఖ పంతులుగారి సమవాలికులు అయిన శ్రీ ముదిగొండి జగన్నాథశాస్త్రి తమ ప్రసంగములో ఇట్లా చెప్పారు. "పంతులుగారు స్వయం కృషి వల్ల పైకివచ్చారు. వారి తొలిమామ రెంటాల వెంకట సుబ్బారావుపంతులుగారండే వారు. వారు వృత్తికి ప్రముఖ న్యాయవాది. లయినా వారు వ్యాపారంలో వారికి అభిరుచి వుండేది. వారి వ్యాపారదక్షత మన నాగేశ్వరరావుగార్కి వచ్చినట్లున్నది. మాతృదేశ దాస్య విముక్తికి గాంధిగారి నాయకత్వంలో జరిగిన సహాయజ్ఞంలో వారు కూడా తెలుకు వెళి సెంట్రల్ అసెంబ్లీ సభ్యులుగా, పత్రికా సంపాదకులుగా, సాహితీ పోషకుడుగా తెలుగుభాషామతల్లికి అజరామరమైన కీర్తిని ఆర్జించిపెట్టారు. కవి పండితులను, వారి పుత్రకాలు ఉచితంగా అన్నపానీ పోషించారు. నా మొదటి రచన "గాంధి నీతి మంజరి" పంతులుగారు ఆచ్ఛాదించి యిచ్చారు. తరువాత ప్రభుత్వం దాన్ని నిషేధించింది. విరాట్రాకరణం లగాయితు మన జిల్లాలోని దాగల్లు ఆశ్రమం, రాజమండ్రి దుర్గర శీతాపనగల ఆశ్రమం వారి సహాయంతోనే నెలకొల్పబడినవి. కాంగ్రెసు పుణ్యక్షేత్రం, హరిజోద్ధరణం, గ్రంథాలయోద్యమం వారి నాయకత్వంలో జరిపారు.

ప్రముఖ రచయిత శ్రీ మేడూరి సూర్యనారాయణశర్మ తమ ప్రసంగంలో ఆంధ్ర భోజుడు కృష్ణదేవరాయలను మనం చదివాము. కాని ఏనాకాలంలో అభినవ ఆంధ్ర భోజుడుగా తెలుగుభాషా సరస్వతికి ఆంధ్ర కవి పండితులను పోషించి వారుచేసిన సేవలు, ఆంధ్రపత్రిక వారపత్రిక భారతుల ద్వారా చేసిన కృషి మరువ రాని ఆనందించే భాగ్యం కలిగింది. తెలుగువారిని ఒక జాతిగా తీర్చిదిద్దిన మహామనీషి. వారికి నా జోహార్లు అర్పిస్తున్నానన్నారు.

శ్రీ కిట్టాలపల్లి సుబ్బారావు తమ ప్రసంగములో 19 వ శతాబ్దపు పరిభాగము ఈ శతాబ్దపు అర్ధభాగము శ్రీ నాగేశ్వర శతాబ్దమని పిలిస్తే సమంజసంగా వుంటుందని, తెలుగువారు తొలి వారపత్రిక దినపత్రిక భారతులద్వారా చేసిన సాహితీసేవ, ప్రతి గ్రంథాలయానికి వారి పత్రికలు, పుస్తకాలు ఉచితంగా ఏంపి చేసిన గ్రంథాలయసేవ, స్వాతంత్ర్యోద్యమంలోకి కన్నుకొల్పి అధ్యక్షులే కాంగ్రెస్ ఏంపికలు చేసిన సేవ విశిష్టమయినవన్నారు. పంతులుగారి జీవితమును భావితరాల వారికి ముఖ్యంగా విద్యార్థులకు బోధించాలని ఆయన సూచించారు.

సభాధ్యక్షులు శ్రీ సీతా రామయ్య విద్యార్థులకు పంతులుగారి జీవితం గురించి వ్యాసరచనపోటీ పెట్టాలని చెప్పారు. శ్రీ కె. సుబ్బారావు వందన సమర్పణ చేశారు. (స్వ.)

మోడీ రబ్బరు టైర్ల ఫాక్టరీ

న్యూఢిల్లీ, మే 12 : మోడీ రబ్బరు టైర్లు, బ్యాటరీ ఫోర్ క్లీ లాంటివి తయారు చేసే ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందని మోడీ రబ్బర్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ ఎం. కె. మోడీ తెలిపారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వీర్ బహదూర్ సింగ్, పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. దామోదర్, ముఖ్యమంత్రి (శ్రీ బి. నారాయణ దత్తుతో మోడీ సోదరులు ఇటీవల సమావేశమయినట్లు మోడీ రబ్బర్ లిమిటెడ్ వారి కొత్త పథకం, రెండు సంవత్సరాలలో నిర్మించబడిన ఈ ఫ్యాక్టరీలో సంవత్సరానికి 5 లక్షల టైర్లు, ట్యూబులు తయారవుతాయి.

ట్రయినింగ్

(పింటింగ్ ప్రెస్ వర్క్, రేడియో మెకానిక్, మోటారు డ్రైవింగ్ & టైపింగ్ అవసరమైన ఉద్యోగాల, శిక్షణనిచ్చుటకు I రా. MO సంపర్కము.

A.P.T.T.College(Recognised)
Tilak Road, TIRUPATI.

రేడియో మెకానిజం

(ట్రాన్సిస్టర్, ఎ.సి./డి.సి, ఎ.సి రేడియోల ఎస్సెంబ్లింగ్, రిపేరింగ్ నేర్చుకొనుటకు పుస్తకాలు మూడవ ముద్రణలు రు. 17/— సీసీ మొ: అంప్లిఫైర్లు రు. 9.50 పరియు 4 నెలలు పోస్టల్ ట్యూషన్ తెలుగులో గలవు. వివరములకు : సుభాష్ రేడియో హౌస్, వికిరకేల్, నల్లగొండ జిల్లా, ఎ. పి.

మే 17 నిడుదల! ఉదయంనుంచీ

పుష్కలంగా హేమమాలిని నటనలతో...

దులవాన్ జీవిత కథలో

జగత్తుంద్ర అర్జీక్షుమార్ హేమమాలిని జమున

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్ విడుదల: నవయుగ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పింగాణీ పరిశ్రమ

(లోకాలం సి. ఐ., కర్నూలు జిల్లా.

ఇచ్చట మేలిరకం పూరనాయ బాటిలు 1 లీటరునుండి 20 లీటర్లవరకు గుండ్రం, చతురస్రం వివిధ పరిమాణాలలో దొరుకును. కొనుగోలు విషయమై ఈ క్రింది వారిని సంప్రదించవచ్చును.

సూపరింటెండెంట్.

సవరణ - వేలం ప్రకటన

జి.సి. సోహన్‌రాజ్ & కం, పాస్ట్రోకర్. నెం. 8/19, బజారు వీధి, తిరుపతి రైల్వేస్టేషన్ నెం. 10 సిజిఆర్. వీరివద్ద కుదువ వుంచిన గలు వాయిదాపోయినప్పటికిన్ని వాటిని తీసుకొనిపోని కుదువపగలను 9—5—75తేదీన వేలం వేయబడునని ప్రకటించినాము కాని కొన్నికారణములవలన వచ్చిన వేలమును 16—6—75 తేదీకి మార్చడమైనది. నటరాజ శ్రీరాములు శెట్టి, ప్రభుత్వము అనుమతించిన యేలందారు, నెం. 12—6—144, బజారువీధి, చిత్తూరు.

వేలం ప్రకటన

వి. ఎస్. సుబ్రహ్మణ్యం మొదలియార్, పాస్ట్రోకర్, వి.సి. నెం. 6/15, పిరాంబుర్ & కం., కాన్వెస్టు నెం. 4 65. [illegible] నెం. 4/81 నుం 28.5.75 [illegible] 10 గంటలు నుండి జరిగిన [illegible] వేలం గెలవబడినది. [illegible] ప్రకారము [illegible] ప్రతిపాదనలు [illegible] యిచ్చుటకు [illegible] నెం. 12—6—144, బజారువీధి, చిత్తూరు.

అముదాలపలసకో ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్. నెం. ఏ300

(సహకార పందరాల ఫ్యాక్టరీ)

అముదాలపలస (శ్రీకాకుళంజిల్లా) ఆం. ప్ర

టెండరు నోటీసు

అముదాలపలస ఫ్యాక్టరీ ఆవరణలో ఎస్.ఒ.ఆర్.వద్ద Loose dry Bagasse కొనుగోలుచేయ నుకు వేలంచేసిన టెండర్లు కోరడమైనది. అభినందబ్యాగేజిమొత్తం సుమారు 3000 మెట్రిక్ టన్నులు. ఆసక్తి గల వారు తమ ఆఫర్లు పంపవచ్చును. టెండర్లు 31—5—75 తేదీలోగా క్రింది సంతకపు దారునికి చేరవలెను. టెండర్లు అదే రోజు సా. 4 గంటలకు తెరచెదరు.

(సం.) జె. రామ్‌బాబు,
మేనేజింగ్ డైరెక్టర్

రేడియో మాస్కో

పిలుపు

వేసవి కార్యక్రమము

ఇండియాలోని శ్రోతలకు రేడియో మాస్కో ప్రతిదినము కార్యక్రమములను ప్రసారం చేస్తుంది.

తెలుగు

కాలము (ఐ.యస్.టి.)	మీటర్ బ్యాండ్
17.30—18.00	16, 19, 25
20.00—20.30	16, 19, 25

రేడియో మాస్కో కార్యక్రమముల గూర్చి కావలసిన వివరములకై నా మీరు రేడియో మాస్కో కరస్పాండెంట్ ఫ్ ఇండియా, విటలీ ఇలియాషింక్, ఎ56/6, వసంత్ విహార్, న్యూఢిల్లీ—110057 వారికి వ్రాయండి.

అమ్మకము

గుంటూరు అమరావతి రోడ్డు బారతోటల (అన్నదాన సత్రము యోకురు)లోగల (తోట) మేకల రంగారావు తిప్పిరెడ్డి పార్థసారథిగారి డోర్ నెం. 4—16—71 257 చ.గజముల స్థలములో కట్టిన పక్కా బిల్డింగు అన్నిహంగులతోటి అమ్మకమునకు సిద్ధముగా వున్నది. వివరములకు పేమూరి నాగభూషణేశ్వరరావు, జి. కాం. సేల్సుటాక్సు డిపార్టుమెంటు రామవరప్పాడు, విజయవాడ.

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ వేలం నోటీసు

క్లెయిములుచేయబడని/ తీసుకువెళ్లని/ పరులు చేయబడినటువంటి ఈ క్రింద తెలిపిన సామగ్రిని స్థానిక కస్టమ్స్ అధికారులు అనుమతి యిచ్చే నిబంధనలకు లోబడి 1963 మేజర్ పోర్టు ట్రస్ట్ చట్టము, సెక్షన్ 61 మరియు 62 నిబంధనల క్రింద బహిరంగ వేలములో ట్రాఫిక్ మేనేజరు వారి కార్యాలయము (డాక్ ఏరియా), విశాఖపట్నం పోర్టు ట్రస్టు, విశాఖపట్నం—1 నందు 19—6—1975 ఉ. 10 గంటల నుంచి అవసరమైన, ఆ మరుసటి దినాలలో విక్రయింపబడునని ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయడమైనది.

"రాక్ ఫాస్ఫేట్ (బల్క్) పెట్రోలియం కోక్, మెగ్నీషియా స్క్రింకెర్ బల్క్, పౌడర్, స్టెయిన్‌లెస్ స్టీల్ ట్యూబులు, మెటీరియల్ కేస్, స్టీల్ రింగ్స్, రబ్బర్ కెమికల్స్, జనరల్ మెర్చండైజ్ ఇంకా ఇతర వివిధ సామగ్రి వేలమునకు ఉద్దేశించబడినవి.

అమ్మకమునకు సంబంధించిన పూర్తి వివరములను, నరుకు జాబితా వగయిరాలను దరఖాస్తు మీద ట్రాఫిక్ మేనేజర్, విశాఖపట్నం పోర్టు ట్రస్ట్, విశాఖపట్నం—1, (ఆంధ్రప్రదేశ్) వారి నుండి పొందవచ్చును. అసక్తి గల పాటదారులు నిబంధనలను సక్రమంగా తెలుసుకుని పాటలో పాల్గొనుటకు ముందు వాటిని పాటించవలసి ఉండును.

ట్రాఫిక్ మేనేజర్

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్,
తేది 23.4.75, విశాఖపట్నం.

విశ్వదాత కారణ జన్ముడు: తాడికొండ సభలో ప్రముఖుల నివాళి

తాడికొండ, మే 11 : తాడికొండలో దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు 108 వ జయంత్యుత్సవం శ్రీ గిరేశ్వరస్వామివారి ఆలయంలో లలితకళా పరిషత్ ఆధ్వర్యాన నిరాడంబరంగా జరిగింది. అధ్యక్షత వహించిన పరిషత్ అధ్యక్షులు శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు దేశానికి, జాతికి వివిధ రంగాలలో అమూల్యమైన సేవలను కృషి సల్పుటయే గాక, స్వరాజ్య స్వరాష్ట్ర సాధనోద్యమాలలో ఎనలేని సేవ జేసిన పంతులుగారికి జోహార్లర్పించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గద్దె వీర రాఘవయ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ, శ్రీబాగ్ ఒడంబడిక, స్వైమన్ కమిషన్, దుర్గకళామందిరం, ఆచార్యాంజనం, వాటి చరిత్రను వివరించారు. ఆంధ్రుల కల్పతరువు ఆంధ్రపత్రికను పంతులుగారు ఆంధ్రులకు యిచ్చిన దివ్య ఫలముగా ఆయన అభివర్ణించారు. సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్, సాహితీవేత్త శ్రీ నాగళ్ల గురుప్రసాదరావు దేశ సర్వతోముఖాభివృద్ధికి దోహదపడిన ఎందరో త్యాగ పురుషులను నేడు విస్మరించుటకు జరుగుచున్నదని, అది జాతి దవుర్భాగ్యమని వివరించి వ్యక్తపరిచారు. కర్మ, జ్ఞాన, భక్తి మార్గాలను సమన్వయపరిచిన పంతులుగారు గొప్ప ఆధ్యాత్మిక జ్ఞాని అని, వారు కారణజన్ములని, భారతమాత ఉత్తమ పుత్రులని అన్నారు. 'భారతి' ఒక సాంస్కృతిక సంచికయని, ఏ పరిశోధకుడైనా భారతి పురాతన సంచికలు చదవనిదే చేయగలజేమి పుండుచుని, మానవసేవయే మాధవసేవయని ఆక్షరాలా నిరూపించిన మహాత్ముడు పంతులుగారని అన్నారు. ఉపాధ్యక్షులు శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి ఆంధ్రుల సాంఘిక, రాజకీయ, సారస్వత, ఆర్థిక వికాసానికి అంకితమై మచలో చైతన్యాన్ని ఆంధ్రపత్రిక ద్వారా రేకెత్తించిన మహాపురుషుడు అన్నారు. శ్రీ వంగల శ్రీ రామారావుగారు, వీరేశలింగం పంతులు నగారి ఆదర్శాలను పంతులుగా రచలంభించి, సంఘ సంస్కర్తలై జాతి ప్రబోధకులైనారన్నారు. ఆంధ్రగ్రంథమాల ద్వారా ఎన్నో అమూల్యమైన అముద్రిత గ్రంథాలకు వెలుగు చూపించారన్నారు. శ్రీ పండగారి వెంకటస్వామిరాజు, తెలుగు తల్లి నాటకంలో పంతులుగారిపాత్ర పోషించిన వారి స్వానుభవమును వివరించారు. శ్రీ మల్లంపల్లి నాగభూషణం పంతులుగారం దేవాలయోద్ధరణలను, పతిత జనోద్ధరణలను గురించి, శ్రీ మహమ